


# విజయభాను




విశాఖపట్నం, బుధవారం 18-12-2019 | VIJAYABHANU DAILY ★ VISAKHAPATNAM | సంపుటి : 43 సంచిక : 86 పేజీలు : 8 వెల : 1 రూపాయి




# మూడు రాజధానులు!

- విశాఖలో ఎగ్జిక్యూటివ్, కర్నూలులో జ్యుడీషియల్, అమరావతిలో లేజిస్లేటివ్ క్యాపిటల్స్
- నిపుణుల కమిటీ ఆధారంగా భవిష్యత్
- రాజధాని వికేంద్రీకర జరగాల్సిన అవసరం ఉంది
- అన్ని ప్రాంతాలకూ మేలు చేయడమే లక్ష్యం
- రాజధానిపై సీఎం జగన్ కీలక ప్రకటన

అమరావతి: ఆంధ్రప్రదేశ్‌కు బహుశా మూడు రాజధానులు రావొచ్చని ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అన్నారు. శాసనసభలో రాజధానిపై చర్చ సందర్భంగా సీఎం జగన్ మాట్లాడుతూ... అధికార వికేంద్రీకరణ జరగాలని అభిప్రాయపడ్డారు. రాజధాని ఒకే చోట ఉండాలన్న ఆలోచన ధోరణి మారాలని, దక్షిణాఫ్రికా లాంటి దేశాలకు మూడు రాజధానులు ఉన్నాయని వెల్లడించారు.

ఏపీలోనూ బహుశా మూడు రాజధానులు వస్తాయోమో. విశాఖలో ఎగ్జిక్యూటివ్ క్యాపిటల్, కర్నూలులో జ్యుడీషియల్ క్యాపిటల్, అమరావతిలో లేజిస్లేటివ్ క్యాపిటల్ పెట్టొచ్చు. జ్యుడీషియల్ క్యాపిటల్ ఒకవైపున, ఎగ్జిక్యూటివ్ క్యాపిటల్ ఒకవైపున, లేజిస్లేటివ్ క్యాపిటల్ ఇక్కడ పెట్టొచ్చు. మూడు క్యాపిటల్స్ రావాల్సిన పరిస్థితి కనిపిస్తావుంది. దీనిపై సీరియస్‌గా చర్చించాల్సిన అవసరముంది. డబ్బులు ఎక్కడి నుంచి వస్తున్నాయి, ఎలా ఖర్చు చేస్తున్నాం అనే దానిపై జాగ్రత్తగా వ్యవహరించాలి. విశాఖలో ఎగ్జిక్యూటివ్ క్యాపిటల్ పెడితే పెద్దగా ఖర్చవదు. ఉద్యోగులు పనిచేయడానికి కావాల్సిన సదుపాయాలన్నీ అక్కడ ఉన్నాయి. ఒక మెట్రోరైలు వేస్తే సరిపోతుంది. ఇటువంటి ఆలోచనలు సీరియస్‌గా చేయాలి. ఇటువంటి ఆలోచనలు చేయడం కోసమే నిపుణులతో ఒక కమిటీని వేశాం. ఈ కమిటీ అధ్యయనం చేస్తోంది. వారం పదిరోజుల్లో నివేదిక ఇవ్వనుంది. ప్రస్తుత పరిస్థితుల్లో రాజధాని ఎలా నిర్మిస్తే బావుంటుందనే దానిపై సుదీర్ఘమైన నివేదికను కమిటీ తయారు చేస్తోంది. నివేదిక వచ్చిన తర్వాత లోతుగా చర్చించి మంచి నిర్ణయం తీసుకుని భవిష్యత్ తరాలకు మంచి జరిగేలా ముందుకు వెళ్లాలి. మనకున్న ఆర్థిక వనరులతో ఏవిధంగా చేయాలన్న దానిపై ఆలోచించి నిర్ణయం తీసుకోవడం జరుగుతుందని సీఎం వైఎస్ జగన్ అన్నారు. ఇంతకంటే మంచి సలహాలు, సూచనలు ఇస్తే

తరువాయి 2లో..

# రాజధాని ఏదీ.. ఎక్కడ..?

అమరావతి : రాజధాని నిర్మాణంలో అస్తవ్యస్త విధానాలతో చంద్రబాబు ప్రజల్ని మోసం చేశారని వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే ధర్మాన ప్రసాదరావు అన్నారు. రాజధానిపై తీసుకునే కీలక నిర్ణయాలు రాజ్యాంగ పరిధిలో ఉండాలని హితవు పలికారు. అన్ని ప్రాంతాలకు సమన్యాయం జరగాలని పేర్కొన్నారు. అమరావతిపై అన్ని ప్రాంతాల్లో అసంత ృప్తులు ఉన్నాయని తెలిపారు. ప్రధాన రాజకీయ పార్టీల నుంచి కనీస అభిప్రాయాలు తీసుకోలేదని టీడీపీ పాలనపై విమర్శలు గుప్పించారు. రాజధాని నిర్మాణంపై చర్చ సందర్భంగా ఆయన అసెంబ్లీలో మంగళవారం సుదీర్ఘంగా ప్రసంగించారు. 'చంద్రబాబు ఊహలతోనే దోపిడీకి రంగం సిద్ధమైందని అప్పుడే భావించా. పదేళ్ల హక్కులున్నా హైదరాబాద్‌ను వదిలేసి వచ్చాం. అమరావతి అనే బూచి చూపించారు. రాజధాని లేకుండా రాష్ట్రం ఇప్పటికీ కొనసాగుతోంది. చంద్రబాబు విజ్ఞతతోనే వ్యవహరించారా? రాజధానిలో ఎక్కడ ఏ ఆఫీసు ఉందో కూడా తెలియదు. రాజధాని అభిప్రాయం చెప్పాలని శివరామకృష్ణ కమిటీ వేశారు. కానీ, ఆ కమిటీ నివేదిక వచ్చే వరకు కూడా చంద్రబాబు ఆగలేకపోయారు. బాబు ఎందుకు అలా చేశారో సమాధానం చెప్పాలి.

రాయలసీమ, ఉత్తరాంధ్రలో ప్రభుత్వ కార్యాలయాల ఏర్పాటుకు 10 ఎకరాలకు మించి భూమి అందుబాటులో లేదని చెప్పారు. 70 ఏళ్లుగా అభివ ృద్ధి మొత్తం హైదరాబాద్‌లోనే కేంద్రీక ృతమైంది. అన్ని వర్గాలు, వ్యక్తులు హైదరాబాద్‌లోనే పెట్టుబడులు పెట్టారు. హైదరాబాద్ వదిలి వచ్చేందుకు ఎవరికీ ఇష్టం లేదు. ఉమ్మడి రాష్ట్రంలో అన్ని ప్రాంతాలను అభివ ృద్ధి చేసి ఉంటే.. విభజన జరిగినా మనకు ఆవేదన ఉండేది కావు. భవిష్యత్‌లో మరోసారి దగా జరగకుండా చూడాల్సిన బాధ్యత మనపై ఉంది.

గత ఐదేళ్లలో కేంద్రం 23 విద్యాసంస్థలను ఇస్తే శ్రీకాకుళంలో ఒక్కసంస్థ కూడా ఏర్పాటు చేయలేదు. చంద్రబాబు పార్టీకి అనేకసార్లు

తరువాయి 2లో..

# అసెంబ్లీ నుంచి టీడీపీ సభ్యుల సస్పెన్షన్..



అమరావతి: ఆంధ్రప్రదేశ్ శాసనసభ నుంచి 9మంది తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యేలను స్పీకర్ తమ్మినేని సీతారాం ఒక రోజుపాటు సస్పెండ్ చేశారు. వారిలో నిమ్మల రామానాయుడు, అచ్చెన్నాయుడు, రామకృష్ణ బాబు, సాంబశివరావు, వీరాంజనేయ స్వామి, మద్దాలి గిరి, అశోక్, గద్దె రామ్మోహన్, అనగాని సత్యప్రసాద్ ఉన్నారు. రాజధాని భూముల విషయమై అసెంబ్లీలో చర్చ జరుగుతున్న సందర్భంగా మంత్రి బుగ్గన

తరువాయి 2లో..

# పౌరసత్వ సవరణ చట్టం మానవతావాద చట్టం

- కాంగ్రెస్ చేతిలో పావులుగా మారొద్దు
- విద్యార్థులకు మోదీ పిలుపు



న్యూఢిల్లీ : పౌరసత్వ సవరణ చట్టం (సీఏఏ)పై ఆందోళనలు పెరుగుతున్న నేపథ్యంలో ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ విద్యార్థులకు ఓ పిలుపు ఇచ్చారు. జార్ఖండ్ శాసన సభ ఎన్నికల సందర్భంగా బీజేపీ ప్రచార సభలో మంగళవారం మాట్లాడుతూ విద్యార్థులు తమకు, సంస్థలకు ఉన్న ప్రాధాన్యాన్ని గుర్తించాలని కోరారు. కాంగ్రెస్ చేతిలో పావులుగా మారొద్దని కోరారు. ప్రభుత్వ నిర్ణయాలపై చర్చించి, తమ గళాన్ని ప్రజాస్వామిక పద్ధతిలో వినిపించాలని తెలిపారు. విద్యార్థుల ఆందోళనను ప్రభుత్వం అర్థం చేసుకుందని, అయితే విద్యార్థుల భుజాలపై తుపాకులు పెట్టి కాల్చే అవకాశం అర్బన్ నక్సల్స్‌కు ఇవ్వవద్దని కోరారు.

పౌరసత్వ సవరణ చట్టం మానవతావాద చట్టమని మోదీ చెప్పారు. ఈ చట్టం వల్ల ఏ మతస్థులకూ నష్టం జరగదని స్పష్టం చేశారు. ఈ విషయాన్ని తాను గతంలోనూ చెప్పానని, మళ్ళీ చెప్తున్నానని, పౌరసత్వ సవరణ చట్టం ప్రభావం ఏ మతస్థుడి పౌరసత్వంపైనా ఉండదని చెప్పారు.

ఈ విషయంలో కాంగ్రెస్ అబద్ధాలు ప్రచారం

తరువాయి 2లో..

# అంగన్‌వాడీ కేంద్రాల్లో ప్రీ స్కూల్ విద్య

## మహిళా శిశు సంక్షేమ శాఖా మంత్రి తానేటి వనిత



అమరావతి : రాష్ట్రంలోని అర్బన్ ప్రాంతాల్లో ఉన్న అంగనవాడీ కేంద్రాలను విలీనం చేసి ఒక యూనిట్‌గా ఏర్పాటు చేస్తున్నట్టు మహిళా శిశు సంక్షేమ శాఖా మంత్రి తానేటి వనిత వెల్లడించారు. మంగళవారం శాసనమండలిలో ప్రశ్నోత్తరాల సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. విశాఖలో 20 సెంటర్లను ఒక యూనిట్‌గా, శ్రీకాకుళంలో 7 సెంటర్లను ఒక యూనిట్‌గా, కడపలో 10 సెంటర్లను ఒక యూనిట్‌గా ఏర్పాటు చేసి అందులో చిన్నారులకు కిండర్ గార్డెన్ విద్యను అందిస్తున్నామని వివరించారు. యూనిట్లను ఏర్పాటు చేసిన తర్వాత పిల్లల సంఖ్య 18,041కు పెరిగిందని పేర్కొన్నారు. నర్సరీ విద్యను బోధించేందుకు అంగన్‌వాడీ సిబ్బందికి ప్రీ స్కూల్ ట్రైనింగ్ ఇచ్చామని తెలిపారు. అంగన్‌వాడీ సెంటర్లలో గర్భిణీలు, బాలింతలకు పౌష్టికాహారం తీసుకునేందుకు ఏమైనా ఇబ్బందులు ఎదురైతే.. వాటిని కూడా పరిష్కరించేందుకు తగిన చర్యలు తీసుకుంటామని మంత్రి స్పష్టం చేశారు.

# సోనియాగాంధీ సారథ్యం రాష్ట్రపతిని కలవనున్న విపక్షాలు

న్యూఢిల్లీ: కేంద్ర ప్రభుత్వం కొత్త పౌరసత్వ చట్టం తీసుకువచ్చిన అనంతరం దేశంలోని పలు ప్రాంతాల్లో తలెత్తిన ఆందోళనకర పరిణామాలపై విపక్షాలతో కూడిన ప్రతినిధి బృందం రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్‌ను మరికాసేపట్లో కలుసుకోనుంది. పరిస్థితిని వివరించనుంది. విపక్షాల ప్రతినిధి బృందానికి కాంగ్రెస్ అధ్యక్షురాలు సోనియాగాంధీ సారథ్యం వహించనున్నారు. ఈస్ట్ ఢిల్లీలోని సీలంపూర్‌లో నిరసనకారులకు, పోలీసులకు మధ్య మంగళవారం తాజా ఘర్షణలు చెలరేగిన నేపథ్యంలో విపక్షాల ప్రతినిధి బృందం రాష్ట్రపతిని కలుసుకోనుండటం ప్రాధాన్యం సంతరించుకుంది. జఫరాబాద్

# ఉద్యమ కేసుల ఎత్తివేత

## ఏపీ ప్రభుత్వం కీలక నిర్ణయం

అమరావతి: పలు ఉద్యమాల సందర్భంగా రాష్ట్రవ్యాప్తంగా నమోదైన కేసులను ఎత్తివేస్తూ ఏపీ ప్రభుత్వం మంగళవారం కీలక నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు హెూంశాఖ కార్యదర్శి కేఆర్ఎం కిశోర్ కుమార్ ఉత్తర్వులు జారీ చేశారు. 2016 జనవరిలో తుని, తూర్పుగోదావరి జిల్లాలో కాపు ఉద్యమం నేపథ్యంలో నమోదైన కేసులను ఎత్తివేస్తున్నట్టు తెలిపారు. దీంతో పాటు భోగాపురం విమానాశ్రయం భూసేకరణకు వ్యతిరేకంగా జరిగిన ఆందోళనలో నమోదైన కేసులను కూడా ఎత్తివేస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. గుంటూరు, అనంతపురం సహా వివిధ ప్రాంతాల్లో రిలయన్స్ ఆస్తుల ధ్వంసం కేసులను ఎత్తివేస్తున్నామని కిశోర్ కుమార్ చెప్పారు.




## టీడీపీ హయాంలో

# అధికార భాషా సంఘం నిర్వీర్యం చేశారు

## పర్యాటక శాఖ మంత్రి ముత్తంశెట్టి శ్రీనివాసరావు



అమరావతి: తెలుగు, ఉర్దూ భాషల అభివృద్ధికి ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి కృషి చేస్తున్నారని పర్యాటక, సాంస్కృతిక శాఖా మంత్రి అవంతి శ్రీనివాస్ అన్నారు. శాసనమండలిలో ప్రశ్నోత్తరాల సందర్భంగా రెండవ అధికార భాషగా ఉర్దూ అనే అంశంపై ఆయన మాట్లాడుతూ... టీడీపీ హయాంలో అధికార భాష సంఘాన్ని నిర్వీర్యం చేశారని మండిపడ్డారు.

వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రి అయిన తర్వాత రాష్ట్రంలో అధికార భాషా సంఘాన్ని ఏర్పాటు చేశారని తెలిపారు. దీనికి సాహిత్యవేత్త యార్లగడ్డ లక్ష్మీప్రసాద్‌ను చైర్మన్‌గా, పలువురు భాషావేత్తలను సభ్యులుగా నియమించారని పేర్కొన్నారు.

ఇక రాష్ట్రంలో ఇప్పటికే అయిదు జిల్లాల్లో ఉర్దూను రెండో అధికార భాషగా అమలు చేస్తున్నట్లు మంత్రి అవంతి తెలిపారు. ముస్లింలు ఎక్కువగా ఉన్న రాయలసీమ జిల్లాల్లో ఉర్దూ రెండో అధికార భాషగా ఉందని పేర్కొన్నారు. ప్రస్తుతం క ృష్ణా, ప్రకాశం జిల్లాల్లో కూడా ఉర్దూ మీడియంను కోరుతున్నారని.. కాబట్టి అక్కడ కూడా ప్రభుత్వ పాఠశాలల్లో ఉర్దూ మీడియం అమలును పరిశీలిస్తామని వెల్లడించారు.

# సచివాలయాలకు సొంత భవనాలు నిర్మించాలి



భీమునిపట్నం : భీమిలి టిడిపి డివిజన్ అధ్యక్షుడు గంటా. నూకరాజు సోమవారం స్పందన కార్యక్రమంలో భీమిలి జోనల్ కార్యాలయంలో ఏ.సి.పి. ఎం.అరునవల్లికి భీమిలి లో ఉన్న సమస్యల పై వినతిపత్రం అంద జేశారు. ఈ సందర్భంగా గంటా నూకరాజు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం సచివాలయం వ్యవస్థను తీసుకొని రావడం చాలా శుభపరిణామమని, కానీ సచివాలయం కార్యాలయాల ఎంపిక సరిగాలేదని గంటా నూకరాజు వినతి పత్రం లో తెలియజేసారు. భీమిలి డివిజన్ లో కొన్ని సామాజిక వర్గాలకు వారి అవసరాలకోసం సామాజిక భవనాలు ఉండేవని, వీటిని గ్రామస్తుల సొంత ఖర్చులతో గాని, ప్రభుత్వ నిధులతో గాని నిర్మించి వాటిని ఆయొక్క సామాజిక వర్గానికి అందించేవారని, వాటిలో ఆ గ్రామంలో జరిగే కార్య క్రమాలకు, సమావేశాలకు ఉపయోగించేవారని, తద్వారా నిర్వహణ ఖర్చులు వారే భరించేవారని , ప్రభుత్వం ఏర్పాటు చేస్తున్న సచివాలయ వ్యవస్థలో భాగంగా కార్యాలయాల కోసం గ్రామాల్లో ఉండే సామాజిక భవనాలలో సచివాలయ కార్యాలయాలు ఏర్పాటు చేస్తామని చెప్పి అన్నీ కమ్యూనిటీ భవనాలను ప్రభుత్వ అధికారులు తీసుకోవడం దారుణమని, సామాన్యులు వారి స్తోమత తగ్గట్టు కార్యక్రమాలు నిర్వహించు కుంటారని, ఖరీదైన కళ్యాణ మండపాల్లో వారు చేసుకోలేరని, అందువలన అధికారులు పునరాలోచించి కమ్యూనిటీ భవనాలపై అందరికీ అందుబాటులో ఉంచాలని అన్నారు.

ప్రభుత్వ ఖర్చులతో నిర్మించిన భవనాల్లో సచివాలయం కార్యాలయాలు ఏర్పాటు చేయాలనే మీ ప్రతిపాదన అయినట్లయితే అన్ని సామాజిక భవనాలకు ఒకేరకమైన నియమావళి వర్తింపజేయాలని కోరారు. కళ్యాణ మండపాలు, సామాజిక భవనాలను వదిలేసి పేదలు చిన్న చిన్న కార్యక్రమాలు చేసుకోవడం కోసం ఏర్పాటు చేసుకున్న సామాజిక భవనాల్లో సచివాలయ కార్యాలయాలు ఏర్పాటు చేస్తామని లాక్కోవడం సరైన నిర్ణయం కాదని, అందరికి సమన్యాయం చేయాలని అధికారులకు సూచించారు.అలాగే భీమిలి బీచ్ లో ఏర్పాటు చేసిన ఓపెన్ జిమ్ చాలా ఆహ్లాదకర%శీ%గా ఉందని, ఎంతోమంది పిల్లలు, పెద్దలు దీనిని ఉపయోగించు కుంటున్నారని కానీ ఓపెన్ జిమ్ నిర్వహణ చాలా అధ్వాన్నంగా ఉందని, దీన్ని సంరక్షణ కోసం కేర్ టేకర్ ని నియమించినట్లయితే బాగుం టుందని. తెలియజేసారు. ఓపెన్ జిమ్ చాలామందికి చాలా విధాలుగా ఉపయోగ పడుతున్న ద ృష్ట్యా, దీనిని సమరక్షన కోసం ఒక వ్యక్తిని నియమించినట్లయితే ఇంకా ఎక్కువరోజులు ఉపయోగపడే అవకాశం ఉందని సూచించారు. అదేవిధంగా భీమిలి బీచ్ లో పర్యాటకులు పెరిగిన ద ృష్ట్యా గజ ఈతగాళ్ల నియమించాలని గజ ఈతగాళ్ళు లేని కారణంగా చాలా మంది పర్యాటకులు సముద్రంలో ప్రాణాలు కోల్పోయిన ద ృష్ట్యా, గజ ఈతగాళ్లను నియమించాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు కాసరపు నాగరాజు, మారోజు సంజీవకుమార్, కొక్కిరి అప్పన్న, గిడుతూరి శ్రీనివాసరావు, గూడుపు రాజు, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## పదోతరగతి శతశాతం ఫలితాలు పై దృష్టి సారించాలి

### సర్వ శిక్ష అభియాన్ ప్రాజెక్ట్ అధికారి మల్లికార్జునరెడ్డి



నర్సీపట్నం : పదవతరగతి శత శాతం ఉత్తీర్ణత పై దృష్టి సారించాలని కేజీబీవీ అధికారులకు సర్వ శిక్ష అభియాన్ ప్రాజెక్టు అధికారి మల్లికార్జునరెడ్డి ఆదేశించారు. మంగళవారం ఆయన డివిజన్లోని వేములపూడి గొలుగొండ కేజీబివిలను సందర్శించారు. ఈ సందర్భంగా ఖాళీగా ఉన్న స్థలాలను గుర్తించి వాడుకలోకి తేవాలన్నారు. కిచెన్గార్డెన్ పై ప్రత్యేకంగా శ్రద్ధ చూపించాలని సూచించారు. సిలబస్ పూర్తి చేసి విద్యార్థులకుప్రత్యేకంగా పాఠాలు మరలా బోధించాలని వారికి అవగాహన కల్పించా లన్నారు. వారి ఉన్నత స్థితికి దృష్టి సారించాలని కోరారు.

ఈ కార్యక్రమంలో కేజీబీవీ వేములపూడి ప్రత్యేక అధికారిణి భవాని తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ సత్యదేవుని నిత్య అన్నదాన పధకానికి రూ.లక్ష విరాళం



అన్నవరం : తూ.గో.జిల్లా ప్రముఖ పుణ్యక్షేత్రము అన్నవరం శ్రీ వీరవేంకట సత్యనారాయణ స్వామివారి దేవస్థానంలో ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న నిత్య అన్నదాన పధకానికి విశాఖపట్నం సిరిపురం కు చెందిన శ్రీమతి వీరభట్ల.వెంకటలక్ష్మి రూ.1,00,001/- విరాళమును దేవస్థానం ఏఈవో ప్రసాద్ కు అందజేసి దీనిపై వచ్చు వడ్డీతో ప్రతీ సంవత్సరం జ్యేష్ఠ బహుళ చవితి నాడు వీరభట్ల.వెంకట రామక ృష్ణ శర్మ పేరున అన్నదానం జరిపించవలసినదిగా కోరారు.ఈ సందర్భంగా దాతలను ఏఈవో ప్రసాద్ అభినందించారు.

# గొర్రెపిల్ల అధిక బరువుతో పుడితే మరింత ఆదాయం



సమావేశంలో మాట్లాడుతున్న గోవాడ పశువైద్యాధికారిణి బి.లక్ష్మీ లిఖిత

### గోవాడ పశు వైద్యాధికారిణి బి.లక్ష్మీ లిఖిత

చోడవరం: పుట్టిన గొర్రె పిల్ల ఆరోగ్యంగా అధిక బరువుతో పుడితే నెలల వ్యవధిలోనే ఆదాయం పొందవచ్చని గోవాడ పశు వైద్యాధికారిణి బి.లక్ష్మీలిఖిత అన్నారు. మండలంలోని దుడ్డుపాలెం గ్రామంలో గొర్రె పెంపకందారులతో మంగళవారం ప్రత్యేక శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. చోడువరం పశు వైద్యశాల ఏడి టి.చిన్నంనాయుడు సభాధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో గొర్రెల మందలకు వచ్చే సాధారణ వ్యాధులు, చికిత్స, ఉత్పత్తి నష్టాల అంచనా తదితర వాటిని అడ్డూరు పశువైద్యాధికారిణి ఎ.అరుణకిరణ్ వివరించారు.

ఈ కార్యక్రమంలో జీవమిత్ర పరమేశ్వరరావు, వెటర్నరీ అసిస్టెంట్ టి.కృష్ణకుమార్, గొర్రెల పెంపకందార్ల సంఘం నాయకులు, సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## కామ్రేడ్ డి.శారద స్ఫూర్తితో

# మహిళలను సంఘటితం చేద్దాం-సమస్యలపై ఉద్యమిద్దాం! : - బి.పద్మ




విశాఖపట్నం : శ్రామిక మహిళా సంఘం (సీఐటియూ) నేత, విశాఖలో ఐద్వా వ్యవస్థాపకులలో ఒకరైన కామ్రేడ్ డీ. శారద స్ఫూర్తితో మహిళలను సంఘటితం వారి సమస్యలపై మరింత కృషి చేయాలని ఐద్వా నగర సహాయ కార్యదర్శి బీ. పద్మ పిలుపునిచ్చారు. డిసెంబర్ 17 వ తేదీ కామ్రేడ్ శారద 15 వ వర్ధంతి సందర్భంగా ఐద్వా, సీఐటియూ ఆధ్వర్యంలో మంగళవారం జగదాంబ సీఐటియూ ఆఫీస్ లో వర్ధంతి సభ జరిగింది. ముందుగా శారద గారి చిత్ర పటానికి సీఐటియూ సీనియర్ నాయకులు జీ. పోలేశ్వర్రావు, ఐద్వా సీనియర్ నాయకురాలు బేగం పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం ఐద్వా నగర అధ్యక్షురాలు వై.సత్యవతి అధ్యక్షతన జరిగిన సభలో పద్మ మాట్లాడుతూ కమ్యూనిస్టు కుటుంబ నేపధ్యంనుండి వచ్చిన శారద చిన్నతనం నుండే నిరాడంబరతను, కమ్యూనిస్టు విలువలను అందిపుచ్చుకున్నారని, అదే నిబద్దతతో చివరివరకు జీవించారని అన్నారు. మహిళా కార్మికుల సమస్యలను పరిశీలించి వాటి పరిష్కారానికి శ్రామిక మహిళా సంఘాన్ని ఏర్పాటుచేసి వారి వేతనాలు, సౌకర్యాలు, సమస్యలపై మహిళలను సంఘటితం చేసారని అన్నారు. స్టీల్ప్లాంట్, బీహెచ్పీవీ, విశాఖ డెయిరీ వంటి ప్రభుత్వ రంగ పరిశ్రమలలో కార్మికుల పోరాటాలకు మద్దతునివ్వడమే కాకుండా ఆ పోరాటలలోనికి మహిళలను కూడా భాగస్వాములను చేసేవారని, ఆవిధంగా వచ్చిన మహిళలతో నిరంతరం వెన్నంటి ఉండి విశాఖలో మహిళా ఉద్యమం అభివృద్ధికి కృషి చేసారని, ప్రభుత్వ విధానాల వలన నేడు మహిళలు ఆర్థిక ఇబ్బందులతో పాటు మహిళల మనుగడే ప్రశ్నార్థకంగా మారుతున్న తరుణంలో శారద గారు చూపిన బాటలో సమస్యల పట్ల అవగాహన పెంచుకుని మహిళలను మరిన్ని పోరాటాలలోకి తీసుకురావాలని, అదే శారదగారికి మనం అందించే నిజమైన నివాళి అన్నారు. సీపీయం జిల్లా కార్యదర్శి కే. లోకనాథం మాట్లాడుతూ కార్యకర్తల పట్ల శారదగారి జీవితం ప్రతిఒక్కరికీ ఆదర్శమని, కార్యకర్తలపట్ల శ్రద్ధ, పని పట్ల అంకిత భావం, విషయ పరిజ్ఞానం, సమస్యల పట్ల అవగాహన, క్రమశిక్షణ కలిగిఉండేవారని, ఎటువంటి అధికారులనైనా ధైర్యంగా ఎదుర్కొనేవారని, పోరాటం జరిగేటప్పుడు ఆమె ముందుపీఠిన నిలబడేవారని, కొత్త వారికి అనేక విషయాలలో తర్ఫీదునిచ్చి వారిని నాయకులుగా తీర్చిదిద్దారని, ఆమె ప్రజల మనిషి అని ఆమెను మనమంతా ఆదర్శంగా తీశుకోవాలని అన్నారు. శ్రామిక మహిళా సంఘం( సీఐటియూ) నగర కన్వీనర్ యం.కామేశ్వరి మాట్లాడుతూ శారద గారు ఆనాడు వేసిన బాటలో నేడు తాము నడుస్తున్నామని, నగరంలో అసంఘటిత రంగంలో పని చేస్తున్న మహిళల సమస్య పెరుగుతున్నాయని, వాటిపై భవిష్యత్ లో మరిన్ని ఉద్యమాలు నిర్వహించాల్సి ఉందని అన్నారు. సీఐటియూ సీనియర్ నాయకులు జీ. పోలేశ్వర్రావు మాట్లాడుతూ శారదా ట్రస్ట్ పేరుతో పేరుతో అరకులో 32 గిరిజన గ్రామాలకు స్వచ్ఛమైన తాగునీరు ఉచితంగా అంధిస్తున్నామని, శారద స్కూల్, శారద న్యాయ సలహా కేంద్రం పేరుతో శారద గారి ఆశయాలను ముంధుకు తీసుకుని వెళ్తున్నామని అన్నారు. శారద లీగల్సెల్ కార్యదర్శి కే. అనురాధ, ఐద్వా రాష్ట్ర ఉపాధ్యక్షులు ఆర్.యన్. మాధవి, ప్రజానాట్యమండలి నగర కార్యదర్శి జీ. రమణ, ఐద్వా సీనియర్ నాయకురాలు బీ. రమణీ తదితరులు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఐద్వా నగర ఆఫీస్ బేరర్స్ సీహెచ్. సుమిత్ర, ఏపీ. పద్మావతీ, ఏ.పుష్ప, బి. ఈశ్వరమ్మ, కే.మణి, కే. హేమలత, భవాని, కే. రమణమ్మ, సిఐటియూ నాయకులు సూరీడు, జగన్నాధం, దాసు, అల్లు రాజు తదితరులు పాల్గొన్నారు.

మొదటి పేజీ తరువాయి

# ఏపీలో మూడు రాజధానులు!?

తీసుకుంటామన్నారు. అనంతరం మంత్రి బొత్స సత్యనారాయణ మాట్లాడుతూ. అన్ని ప్రాంతాల అభివృద్ధికి తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలిపారు. తర్వాత సభ నిరవధికంగావాయిదా పడింది.

సభలో హర్షాధ్వానాలు

రాష్ట్రానికి మూడు రాజధానులు వస్తాయేమోనని ముఖ్యమంత్రి వైఎస్ జగన్ అనగానే సభలో అధికార పార్టీ సభ్యులు బల్లలు చరిచి హర్షధ్వానాలు చేశారు. విశాఖలో ఎగ్జిక్యూటివ్ క్యాపిటల్, కర్నూలులో హైకోర్టు, అమరావతిలో చట్టసభలు కొనసాగుతాయని సీఎం జగన్ ప్రకటించగానే సభ్యులు హర్షామోదం తెలిపారు. జై జగన్ అంటూ నినాదాలు చేశారు.

## రాజధాని ఏదీ.. ఎక్కడ..?

అధికారం ఇచ్చిన మా జిల్లాకు ఒక్క సంస్థ కూడా ఇవ్వలేకపోయారు. రియల్ ఎస్టేట్ వ్యాపారం కోసమే బాబు ప్రణాళికలు వేశారని ముందే చెప్పా. లక్ష కోట్లు పెడితేకాని చంద్రబాబు అనుకున్న రాజధాని పూర్తవదు. సాధ్యంకాదని తెలిసినా నమ్మించే ప్రయత్నం చేశారు. రాజధాని లోక కల్యాణం కోసమా? లోకేష్ కల్యాణం కోసమా?'అని ధర్మాన చురకలంటించారు.

## రాజధాని పేరుతో భారీ కుంభకోణం వైకాపా ఎమ్మెల్యే గుడివాడ అమర్నాథ్



రాజధాని పేరుతో చంద్రబాబు నాయుడు భారీ కుంభకోణానికి పాల్పడ్డారని వైఎస్సార్సీపీ ఎమ్మెల్యే గుడివాడ అమర్నాథ్ ఆరోపించారు. అసైన్డ్ భూములను బలవంతంగా లాక్కొని తన బినామీలకు కట్టబెట్టారని విమర్శించారు. రాజధాని నిర్మాణంపై చర్చ సందర్భంగా మంగళవారం ఆయన అసెంబ్లీలో మాట్లాడుతూ.. గత చంద్రబాబు నాయుడు ప్రభుత్వం రాజధాని పేరుతో డ్రామాలాడారే తప్ప ఒక్క శాశ్వత భవనం నిర్మించలేదని మండిపడ్డారు. చంద్రబాబుకు వ్యక్తిగత ప్రయోజనాలు తప్ప రాష్ట్ర ప్రయోజనాలు పట్టవని విమర్శించారు.

రాజధాని పేరుతో కోట్ల రూపాలయను దుర్వినియోగం చేశారన్నారు. సింగపూర్, మలేషియా, బీజింగ్ అంటూ ప్రజలకు భ్రమలు కల్పించారని ఆరోపించారు. రాజధానిలో నాలుగు వితలాచారి సెట్టింగులు తప్ప.. ఒక్క శాశ్వత కట్టడం లేదని ఎద్దేవా చేశారు. వచ్చే ఒలింపిక్స్ను అమరావతిలో నిర్వహిస్తామని చెప్పిన చంద్రబాబు.. కనీసం మండల స్థాయి పోటీలు జరిపే విధంగా కూడా సదుపాయాలు ఏర్పాటు చేయలేదని విమర్శించారు. చంద్రబాబు హయంలో రాయలసీమ, ఉత్తరాంధ్ర జిల్లాలలో అభివ ృద్ధి జరగలేదన్నారు.

## సోనియాగాంధీ సారథ్యం రాష్ట్రపతిని కలవనున్న విపక్షాలు

ఏరియాలో నిరసనకారులు చేపట్టిన ప్రదర్శన ఒక్కసారిగా హింసాత్మకంగా మారింది. ఆందోళనకారులు పోలీసులపైన, రోడ్లపై వెళ్తున్న బస్సులపైన రాళ్లు రువ్వడంతో పరిస్థితిని అదుపు చేసేందుకు పోలీసులు లాఠీచార్జీ చేశారు. బాష్పవాయువు ప్రయోగించారు. పలువురుని అదుపులోకి తీసుకోవడంతో పాటు ఘటనా స్థలికి అదనపు బలగాలను రప్పించారు. నిరసన ప్రదర్శనను ఆందోళనకారులు హైజాగ్ చేసి విధ్వంసానికి, లూటీలకు పాల్పడ్డారని, ప్రజల ఆస్తులే టార్గెట్గా దాడులకు దిగారని పోలీసు వర్గాలు చెబుతున్నాయి.

# మంత్రి మేకపాటి చేతుల మీదుగా ముఖ్యమంత్రి సహాయనిధి పంపిణీ



ఆత్మకూరు : ఆత్మకూరు నియోజకవర్గ పరిధిలో దారిద్ర్య రేఖకు దిగున ఉండి వివిధ వ్యాధులతో బాధపడుతూ వైద్యం చేయించుకుని మరియు వైద్య సహాయం కోసం ముఖ్యమంత్రి సహాయనిధి కోసం దరఖాస్తు చేసుకున్న 13 మంది లబ్దిదారులకు ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా రూ.12.70లక్షలు మంజూరు చేయించడం జరిగినది.

నియోజకవర్గ పరిధిలోని రాటకొండ పవిత్ర,తిక్కవరం రూ.1,50,000, మాముడూరు గోపికృష్ణ, ఆత్మకూరు రూ.2,50,000, బాపతు శంకర్ రెడ్డి కొలపనాయుడుపల్లి 35000, గడ్డం రామసుబ్బారెడ్డి బి.అగ్రహారం 40000, గంగవరపు తిరుపతి నాయుడు ఆత్మకూరు 40000, కర్నాటి పెంచలరెడ్డి ఉప్పలపాడు 75000, గడ్డం సుదేశమ్మ బొమ్మవరం 80000, నాగం శంకరయ్య ఉప్పలపాడు 80000, పందిపాటి హేమంత్ సాయి ఆత్మకూరు 175000, మద్దల శ్రీనివాసులు రెడ్డి రావులకొల్లు 80000, చిట్టెం వెంకట లక్ష్మమ్మ మర్రిపాడు 100000, మందలపు వెంకటరత్నం భీమవరం 45000 ఈరోజు అమరావతిలో మంత్రివర్యులు మేకపాటి గౌతమ్ రెడ్డి చేతుల మీద అందజేయడం జరిగింది.

ఈ సందర్భంగా ముఖ్యమంత్రి సహాయనిధి పొందిన లబ్ధిదారులు మన ప్రియతమ ముఖ్యమంత్రి వర్యులు శ్రీ వైయస్ జగన్మోహన్ రెడ్డి గారికి మరియు మంత్రివర్యులు మేకపాటి గౌతమ్ రెడ్డి తమ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# నేటి విద్యార్థులే రేపటి స్వచ్ఛ అంబాసిడర్లు

### - అదనపుకమిషనర్ డా.వి.సన్యాసిరావు

విశాఖపట్నం :- నేటి విద్యార్థులే రేపటి స్వచ్ఛ అంబాసిడర్లని, చైతన్యపరులని, ప్రతి ఇంటిలో వారే స్వచ్ఛతపై అవగాహన కల్పించాలని జివియంసి అదనపు కమిషనర్ డా.వి.సన్యాసిరావు అన్నారు. మంగళవారం స్వచ్ఛ సర్వేక్షన్లో భాగంగా స్వచ్ఛ అంబాసిడర్లతో కలసి ద్వారకనగర్ వద్ద బి.వి.కె కళాశాల నందు జివియంసి అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేసింది

ఈ కార్యక్రమంలో విద్యార్థులనుద్దేశించి అదనపు కమిషనర్ మాట్లాడుతూ స్వచ్ఛ సర్వేక్షన్ 2020 లో విశాఖ నగరం పరిశుభ్రనగరాల జాబితాలో ప్రదమ స్థానం విద్యార్థుల చైతన్యంతోనే సాధించగలమన్నారు. ఏదైనా విద్యార్థి దశనుండే ఏ పనికైనా శ్రీకారం జరుగుతుందన్నారు. చెత్తను ఇప్పుడు తడి, పొడి మరింత ప్రమాదకరమైన వ్యర్థాలుగా విభజించాలన్నారు. ప్రమాదకరమైన వ్యర్థాలను ఎరుపుగరంగు చెత్త డబ్బాలో వేయాలన్నారు. అనంతరం జివియంసి ప్రధానవైద్యాధికారి డా.కె.ఎస్.ఎల్.జి శాస్త్రి మాట్లాడుతూ విద్యార్థు లందరూ మొబైల్ ఫోన్లో స్వచ్ఛత యాప్ ను, పురసేవాయాప్ను డౌన్లోడ్ చేసుకొని అపరిశుభ్ర ప్రదేశాలను ఫొటో తీసి నమోదు చేస్తే వెంటనే జివియంసి నుండి సమస్య పరిష్కారం పొందవచ్చన్నారు.

## కా॥ డి.శారదకు సిఐటియు రాష్ట్ర మహాసభ ఘన నివాళి



విశాఖపట్నంః విశాఖ జిల్లా కార్మికోద్యమ నేత, శ్రామిక మహిళ సమన్వయ కమిటీ వ్యవస్థాపకులు, సిఐటియు నాయకురాలు కా॥ డి.శారద 15వ వర్ధంతి సందర్భంగా డిసెంబర్ 15 నుండి 17 వరకు నెల్లూరులో జరుగుతున్న సిఐటియు 15వ రాష్ట్ర మహాసభ ఘననివాళి అర్పించింది. కా॥ డి.శారద చిత్రపటానికి సిఐటియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కా॥ ఎం.ఏ.గఫూర్ పూలమాలవేసి నివాళు లర్పించారు.

ఈ సదర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో అంగన్‌వాడీ, మిడ్డే మీల్, సిహెచ్‌డబ్ల్యులు అందర్నీ కలిసి సంఘాలు నిర్మించారన్నారు. వారి సమస్యలపై సమరశీల పోరాటాలు జరిపి వారి సమస్యలు పరిష్కరించడంలో ఎనలేని కృషిచేశారు. విశాఖ డైరీలో కార్మికుల దైనందిన సమస్యలపై పోరాటాలు జరిపారు. అసెంబ్లీలో వారి సమస్యలపై చర్చించేలా చర్యలు తీసుకున్నారు. స్టీల్‌ప్లాంట్ నిర్మాణ దశలో అసంఘటితరంగ కార్మికులకు కానీస వేతనాలు, ఇఎస్ఐ, పిఎఫ్ వర్తింపజేయాలని పోరాటం నడిపారు. గిరిజన ప్రాంతంలో ప్రజల సమస్యలు అధ్యయనం చేసి తాగునీరు, విద్య, వైద్యం అందక నరకయాతన పడుతున్నారని వారికి ఇవన్నీ అందుబాటులోకి తీసుకురావాలని అనేక పోరాటాలు చేసారన్నారు.

ఈ కార్యక్రమానికి సిఐటియు రాష్ట్ర అధ్యక్షులు సిహెచ్.నరసింగరావు, సిఐటియు నగర ప్రధాన కార్యదర్శి ఎం.జగ్గునాయుడు, జిల్లా కార్యదర్శి జి.కోటేశ్వరరావు, సిఐటియు నగర అధ్యక్షులు ఆర్.కె.ఎస్.వి.కుమార్, జిల్లా అధ్యక్షులు ఆర్.శంకరరావు తదితరులు పాల్గొన్నారు.

## ప్రాంగణ నియామకాలలో గీతం విద్యార్థుల ఎంపిక




సాగర్‌నగర్ః గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయంలో జరుగుతున్న ప్రాంగణ నియామకాలలో ఇంజనీరింగ్ విద్యార్థులు విజయకేతనాన్ని ఎగరవేస్తున్నారు. ముఖ్యంగా ఇంజనీరింగ్ ఆఖరి సంవత్సరం అభ్యసిస్తున్న విద్యార్థులను ప్రాంగణ నియామకాలు నిర్వహిస్తున్న ప్రముఖ కంపెనీలు భారీ వేతనాలతో ఎంపిక చేసుకుంటున్నాయి. తాజా గా మంగళవారం జరిగిన ప్రాంగణ నియామకాలలో ఎనిమిది మంది విద్యార్థులను అమెరికాకు చెందిన సాఫ్ట్‌వేర్ సంస్థ ఎబిఎస్‌వైజెడ్ ఎంపిక చేసుకుంది. కృత్రిమ మేధ, బ్లాక్‌చైన్ టెక్నాలజీలలో పేరొందిన ఈ సంస్థ వివిధ వడపోతల అనంతరం ఆన్‌లైన్ పరీక్ష, సాంకేతిక పరీక్ష గ్రూప్ డిస్కషన్స్, వ్యక్తిగత ఇంటర్వ్యూల ద్వారా గీతం విద్యార్థులను ఎంపిక చేసిందని ట్రైనింగ్ ప్లేస్‌మెంట్ విభాగం డైరక్టర్ గురుమూర్తి గంగాధరన్ తెలిపారు. విద్యార్థులను గీతం విసి ప్రొఫెసర్ కె.శివరామకృష్ణ అభినందించారు.దీంతో గీతంలో ఇప్పటివరకు జరిగిన ప్రాంగణ నియామకాల సంఖ్య 1200 దాటింది.

## మానవ హక్కులతోనే సమాజ మనుగడ సాధ్యం

### ముగిసిన రిఫ్రెషర్ కోర్సు .. రిజిస్ట్రార్ ఆచార్య వి.క్రిష్ణమోహన్



ఆంధ్ర విశ్వకళాపరిషత్ః మానవ హక్కులను పరిరక్షించుకుంటేనే మానవ మనుగడ సాధ్యపడుతుందని ఏయూ రిజిస్ట్రార్ ఆచార్య వి.క్రిష్ణమోహన్ అన్నారు. మంగళవారం ఉదయం ఏయూ మానవ వనరుల అభివృద్ధి కేంద్రంలో నిర్వహిస్తున్న రిఫ్రెషర్ కోర్సు ముగింపు కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశ సమగ్రత, ప్రశాంతతలకు మానవ హక్కులే ప్రధానమన్నారు. మానవ హక్కులు వ్యక్తి జననం నుంచి మరణం వరకు ఎంతో ఉపయుక్తంగా నిలుస్తాయన్నారు. భవిష్యత్ తరాలకు వీటిని అందించడం ఎంతో అవసరమన్నారు. నేటి వర్తమాన సమాజంలో మానవ హక్కులు ఎంతో ముఖ్యభూమికను పోషిస్తున్నాయన్నారు.

ఎస్.వి వర్సిటీ విశ్రాంత ఆచార్యులు టి.సిద్ధయ్య మాట్లాడుతూ జ్ఞానం మార్పుకు ఉపకరిస్తుందన్నారు. ఇక్కడ నేర్చుకున్న జ్ఞానాన్ని విద్యార్థులకు అందించాలన్నారు. హెచ్‌ఆర్‌డిసి కేంద్రం సంచాలకులు ఆచార్య పి.విశ్వనాథం మాట్లాడుతూ 14 రోజుల శిక్షణలో విభిన్న కోణాల్లో జ్ఞానాన్ని అందించడం జరిగిందన్నారు. మానసిక వత్తిడి నేరు పెద్ద సమస్యగా నిలుస్తోందన్నారు. మానవ హక్కులు వ్యక్తి స్వేచ్ఛకు ఉపకరిస్తాయన్నారు.

సమన్వయకర్త డాక్టర్ ఎస్.హరనాథ్ మాట్లాడుతూ ఆర్‌టిఐ, లైంగిక వేధింపులు నిరోధం, మానవ హక్కులు-అంతర్జాతీయ దృక్కోణం, వినియోగదారులు హక్కులు, మీడియా-మానవ హక్కుల పరిరక్షణ, పర్యావరణం-మానవ హక్కులు తదితర అంశాలపై వివిధ నిపుణులతో తరగతులు నిర్వహించడం జరిగిందన్నారు. కార్యక్రమంలో సమన్వయకర్త ఆచార్య ఎన్.సత్యనారాయణ, ఆచార్య ఎన్.ఏ.డి పాల్ తదితరులు ప్రసంగించారు.

## ఏయూను సందర్శించిన ఇస్రో నిపుణులు

### వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి



ఆంధ్ర విశ్వకళాపరిషత్: ఆంధ్ర విశ్వవిద్యాలయాన్ని ఇండియన్ స్పేస్ రీసర్చ్ ఆర్గనైజేషన్ (ఇస్రో) నిపుణులు సందర్శించారు. మంగళవారం ఉదయం ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డితో ఇస్రో మేనేజ్‌మెంట్ సిస్టమ్స్ ఏరియా(ఎంఎస్ఏ) డిప్యూటి డైరెక్టర్ వి.కుంబకర్నన్ సమావేశమయ్యారు. ఈ సందర్భంగా వీసీ కుంబకర్నన్‌ను సత్కరించారు.

## రెండు నెలల సిఆర్‌పిఎఫ్ పాల పోరాటం ఫలించింది

### సిఆర్‌పిఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు డా.గొండు సీతారాం



విశాఖపట్నం: పోషక పదార్ధాలు లోపించిన చిన్నారుల్లోను, గర్భిణీలు, బాలింతలకు జిల్లావ్యాప్తంగా రెండు నెలల క్రితం అంగన్‌వాడీ కేంద్రాల నుండి నిలిచిపోయిన పాల సరఫరాను ఛైల్డ్‌రైట్స్ ప్రొటెక్షన్ ఫోరం వివిధ రూపాల్లో చేపట్టిన పోరాటాలు, నిరసనలు, స్త్రీ, శిశు సంక్షేమశాఖ మంత్రి, ఉన్నతాధికారుల దృష్టికి లేఖల రూపంలో తీసుకువెళ్ళింది. దీనికి స్పందించిన విశాఖ జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు మంగళవారం నుండి జిల్లాలోని అన్ని అంగన్‌వాడీ కేంద్రాలకు సరఫరా చేస్తున్నారు. ఈ సందర్భంగా ఛైల్డ్‌రైట్స్ ప్రొటెక్షన్ ఫోరం రాష్ట్ర అధ్యక్షుడు డా.గొండు సీతారాం మాట్లాడుతూ మద్దిలపాలెం సెక్టార్ కెఆర్‌ఎం కాలనీ-4 అంగన్‌వాడీ కేంద్రాన్ని మంగళవారం సందర్శించి అక్కడి బాలలు, గర్భిణీలు, బాలింతలు నుండి సమాచారం సేకరించారు. ప్రభుత్వం తమ ఫోరం నిర్వహించిన పోరాటాలను సమర్థించడం హర్షణీయమన్నారు.

## వైకాపా అధికారంలోకి రావడంలో వైఎస్ షర్మిలా పాత్ర కీలకం

### తండ్రి రాజన్న ఆశయాల సాధనే లక్ష్యంగా తనయులు



మాధవధారః సుదీర్ఘకాలం పాటు ప్రజా సమస్యలపై పోరాటాలు చేసిన వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావటంలో దివంగత నేత, మాజీ ముఖ్యమంత్రి డా. వైఎస్ రాజశేఖర రెడ్డి తనయురాలు, సీఎం జగన్మోహన్ రెడ్డి సోదరి అయిన వైఎస్ షర్మిల రెడ్డి పాత్ర కీలకమని సంఘ సేవకుడు, మాధవధార ప్రభుత్వ పాఠశాల పూర్వ విద్యార్థుల సంఘం చైర్మన్, వైకాపా నాయకుడు సనపల బంగారురాజు తెలియజేశారు. మంగళవారం స్థానిక 39వ వార్డు వైకాపా పార్టీ కార్యాలయం వద్ద వైఎస్ షర్మిల జన్మదినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ వేడకలకు ముఖ్య అతిధిగా హాజరైన సనపల బంగారు రాజు కేక్‌ను కట్ చేసి పరస్పరం షర్మిల జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసుకున్నారు. ఈ సందర్భంగా సనపల బంగారు రాజు మాట్లాడుతూ తండ్రి రాజన్న ఆశయాలకు అనుగుణంగా ప్రజా సంక్షేమమే ప్రథమావధిగా ముందుకు సాగిపోతున్న జగన్ కుటుంబానికి ఎదురైన విపరీత విపత్కర పరిస్థితులకు ఎదురొడ్డి రాష్ట్ర నలుమూలలా పాదయాత్ర ద్వారా పర్యటించి జగనన్న వదిలిన బాణాన్నంటూ పదునైన మాటల చమత్కారంతో ప్రజలను ఆకట్టుకున్న మహిళా నేతగా సువర్ణాధ్యాయాన్ని లిఖించిందన్నారు. అటువంటి మహోన్నతురాలు పుట్టిన రోజు జరుపుకోవడం అభినందనీయమని అన్నారు. అనంతరం కేక్‌ను చిన్నారులకు, పార్టీ నాయకులు, అభిమానులు, కార్యకర్తలకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో 39వ వార్డు వైకాపా అధ్యక్షురాలు పప్పల సునీత, ఉత్తర నియోజకవర్గం యువజన విభాగం అధ్యక్షుడు నంబాళ్ల ఈశ్వరరావు, ప్రచార కమిటీ అధికార ప్రతినిధి సీపాన రాము, నాయకులు నంబాళ్ల రాధ, సనపల సుమతి, బుడుమూరు దమయంతి కె. సరస్వతి, మాలతి తదితరులు పాల్గొన్నారు.

## మూడు జిల్లాలో 36 మండలాల్లో వైయస్సార్ సంపూర్ణ పోషణ

*- జనవరి నుండి గిరిజనుల్లో రక్తహీనత నివారణకై ప్రభుత్వ ప్రత్యేక శ్రద్ధ*

*- విశాఖ జిల్లా ఏజెన్సీ పర్యటనలో వివరాలు వెల్లడించిన ఆర్జెడి కే పద్మ*



నర్సీపట్నం : నేషనల్ హెల్త్ సర్వే ఆధారంగా గిరిజనుల్లో పోషకాహార లోపం ఎక్కువగా ఉందని గుర్తించడం వల్ల గిరిజన ప్రాంతాల్లో జనవరి నుండి వైయస్సార్ సంపూర్ణ పోషణ పథకాన్ని ప్రవేశ పెట్టేందుకు రాష్ట్ర ప్రభుత్వం నడుంబిగించింది అని స్త్రీ శిశు సంక్షేమ శాఖ రీజనల్ జాయింట్ డైరెక్టర్ కే పద్మ వెల్లడించారు. నర్సీపట్నంలో ఆమె విలేకరుల సమావేశంలో మాటాడారు .రాష్ట్రవ్యాప్తంగా గిరిజన ప్రాంతాల్లో పోషకాహారం అందని వారిని ప్రత్యేకంగా గుర్తించి, వారికి పోషకాహారం అందే విధంగా చర్యలు చేపడుతున్నామన్నారు. అంగన్వాడీ కేంద్రాలకు దూరంగా నివసించేవారు, కొండ ఎగువ ప్రాంతంలో ఉండేవారు అందర్కీ అంగన్ వాడి సేవలు అందేలా చూడడం ప్రధాన ఉద్దేశం అన్నారు. అంగన్వాడీ కార్యకర్త క్యాష్ యాప్ లో వివరాలు నమోదు చేయడం జరుగుతుందన్నారు. లబ్ధిదారులకు గ్రూపు మానిటరింగ్ చేయడం జరుగుతుందన్నారు. ప్రతిరోజు ఆరు నెలల నుండి 36 నెలల వయస్సు వరకు ఒక గుడ్డు 200 ఎం.ఎల్ పాలు రెండు వందల ఎమ్ ఎల్ బాలామృతం అందిస్తారన్నారు. 6 సంవత్సరాలలోపు పిల్లలకు కూడా పాలు గుడ్డు ప్రతిరోజు ఇస్తారన్నారు. ప్రతిరోజు భోజనంతో పాటు పాలు గుడ్లు అందిస్తారు. విశాఖ జిల్లాలో ఏజెన్సీలోని 11 మండలాలతో పాటు మైదాన ప్రాంతాల్లో ఉన్న గిరిజన సబ్ ప్లాన్ లో ఉన్న ఆరు మండలాల్లో ఈ ప్రోగ్రామ్ని ప్రారంభించేందుకు సన్నాహాలు చేస్తున్నట్లు ఆమె తెలిపారు. ఆమె రాత్రి అని చూడకుండా నర్సీపట్నంలో ని బాలసదనం సందర్శించారు. అక్కడ ఉన్న పరిస్థితులపై ఆమె పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో ఆయనతోపాటు ఐసిడిఎస్ సిడిపిఓ శాంతిప్రియ ఉన్నారు .దీనికి ముందు ఆమె డివిజన్లోని వివిధ ప్రాజెక్టుల సూపర్వైజర్ లతో రివ్యూ మీటింగ్ ని జరిపారు. అనంతరం చింతపల్లి జీకే వీధి మండలాల్లోని ఐసిడిఎస్ కేంద్రాలను సందర్శించేందుకు ఉదయం 9 గంటలకు ముందే కేంద్రాలకు చేరారు.

## గీతం నర్సింగ్ కళాశాల ఎన్ఎస్ఎస్ శిబిరం



సాగర్‌నగర్ః గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం ఇనిస్టిట్యూట్ ఆఫ్ నర్సింగ్ అద్వర్యంలో స్థానిక గొండయ్యపాలెం ప్రభుత్వప్రాథమిక పాఠశాలలో జాతీయ సేవా పథకం (ఎన్ఎస్ఎస్) ప్రత్యేక శిభిరాన్ని ఇనిస్టిట్యూట్ ప్రిన్సిపాల్ డాక్టర్ కనకలక్ష్మీ మంగళవారం ముఖ్యఅతిధిగా హజరై ప్రారంభించారు. ఎన్ఎస్ఎస్ ద్వారా స్వచ్ఛ భారత్ అమలతో పాటు పాఠశాల విద్యార్థులకు పౌష్టిక ఆహారం, శారీరక పరిశుభ్రత, పర్యావరణం వంటి అంశాలపై అవగాహన కల్గిస్థామని అన్నారు. గీతం ఎన్ఎస్ఎస్ కో-ఆర్డినేటర్ డాక్టర్ శ్రీనివాస్ మాట్లాడుతూ ఎన్ఎస్ఎస్ ద్వారా జిల్లాలో పలు కార్యక్రమాలను విజయవంతంగా నిర్వహించామని ముఖ్యంగా ప్రభుత్వపాఠశాలలపై దృష్ఠి నిలిపామన్నారు. ఎన్ఎస్ఎస్ ప్రొగ్రామ్ ఆఫీసర్ ప్రొఫెసర్ ఎస్. కస్తూరి మాట్లాడుతూ వారం రోజుల పాటు జరిగే ఎన్ఎస్ఎస్ ప్రత్యేక శిబిరంలో పాఠశాల పరిసరాలలో పరిశుభ్రంగా ఉంచుకోవడం, ఆహరపు అలవాట్లు, మంచినీరు త్రాగడం వల్లకలిగే ప్రయోజనాలు, పరీక్షలకు సిద్దంకావడం వంటి విషయాలను విద్యార్థులకు నేర్పుతామన్నారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఎ.కృష్ణ, ఎన్ఎస్ఎస్ ప్రొగ్రామ్ ఆఫీసర్ ప్రొఫెసర్ కృష్ణవైష్ణవి ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు పాల్గొన్నారు.

## రాజధాని నిర్మాణంపై బాబు చెప్పేవన్నీ అబద్ధాలే

### మంత్రి బొత్స సత్యనారాయణ

అమరావతి : రాష్ట్ర విభజన కంటే చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా పనిచేసిన గత ఐదేళ్ల కాలంలో ఆంధ్రప్రదేశ్ తీవ్రంగా నష్టపోయిందని మంత్రి బొత్స సత్యనారాయణ విమర్శించారు. రాజధాని పేరుతో వేల కోట్ల రూపాయలు దోచుకున్నారని ఆరోపించారు. రాజధాని నిర్మాణంపై చర్చ సందర్భంగా మంగళవారం ఆయన మాట్లాడుతూ.. రాజధాని నిర్మాణంపై చంద్రబాబు చెప్పేవన్నీ అబద్ధాలేనన్నారు. గంటకో మాట మారుస్తున్నారని మండిపడ్డారు. సింగపూర్ ప్రతినిధులు తమతో కూడా సమావేశమయ్యారని, రాజధాని నిర్మిస్తామంటే తమకు అభ్యంతరం లేదని వారికి చెప్పామన్నారు. కానీ, సంపద ఎలా సృష్టిస్తారో అడిగితే.. ప్రజెంటేష్ ఇవ్వకుండా వెళ్లిపోయారని బొత్స తెలిపారు.

సింగపూర్‌తో చంద్రబాబు లోపాయికారి ఒప్పందం చేసుకున్నారని ఆరోపించారు. హైటెక్ సిటీకి ఎన్. జనార్ధాన్‌రెడ్డి పౌండేషన్ వేస్తే... తానే కట్టానని చంద్రబాబు గొప్పలు చేప్పుకుంటున్నారని విమర్శించారు. ఔటర్ రింగ్‌రోడ్డు ఎవరు కట్టారో అందరికీ తెలుసన్నారు. స్విస్ ఛాలెంజ్‌పై ప్రజంటేషన్ ఇవ్వమంటే బాబు ఇవ్వలేదని ఆరోపించారు. వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే పార్థసారధి మాట్లాడుతూ.. చంద్రబాబు చేసుకున్న ఒప్పందం న్యాయబద్ధమైనది కాదు. కనుకే సింగపూర్ కంపెనీ వెనక్కి వెళ్లిపోయిందన్నారు. చంద్రబాబు తన అబద్ధాలను కప్పిపుచ్చే ప్రయత్నం చేస్తున్నారని మండిపడ్డారు.

## రాష్ట్రాభివృద్ధికే అమరావతి నిర్మాణం

అమరావతి: ప్రభుత్వం ఆరోపిస్తున్నట్లుగా కొందరి కోసమే రాజధాని అనేది అవాస్తవం అని.. ఉపాధి కల్పనకు కేంద్రంగా అమరావతి ఉండాలనేది తమ ఉద్దేశం అని చంద్రబాబు స్పష్టం చేశారు. అమరావతి ప్రజా రాజధాని అని, భావితరాలకు అమరావతి కలల రాజధాని అని బాబు పేర్కొన్నారు. అసెంబ్లీలో అమరావతిపై చర్చ జరిగింది. ఈ సందర్భంగా అధికార పక్ష సభ్యులు రాజధాని అమరావతి విషయంలో నాటి ప్రభుత్వ విధానాలపై తీవ్ర విమర్శలు చేశారు. ఈ విమర్శలకు చంద్రబాబు ధీటైన సమాధానం చెప్పారు. "రాష్ట్ర విభజన సమయంలో రాజధాని గురించే ఎక్కువ బాధపడ్డాం. రాజధాని అనేది రాష్ట్రానికి ఒక స్టేటస్. మీరు ఆరోపిస్తున్నట్లుగా కొందరి కోసమే రాజధాని అనేది వాస్తవం కాదు. అమరావతి ఉపాధి కల్పనకు కేంద్రంగా ఉండాలని ఆకాంక్షించాం.


**ఉత్తర రైల్వే**

**టెండరు ప్రకటన**

టెండరు ప్రకటన నెం. 05/సీనియర్.డిఎంఎం/ఎంబి/2019-20 తేదీ: 17.12.2019

ఇ-ప్రొక్యూర్‌మెంట్ పద్ధతి ద్వారా టెండరు ప్రకటన

సీనియర్ డివిజనల్ మెటీరియల మేనేజరు, ఉత్తర రైల్వే మొరదాబాద్-244001 వారు ఇ-ప్రొక్యూర్‌మెంట్ విధానంపై భారతరాష్ట్రపతి తరపున దిగువ ఐటమ్‌ల సరఫరా కొరకు టెండర్లను ఆహ్వానిస్తున్నారు.

| క్ర.సం | టెండరు నెం. | సంక్షిప్త వివరణ | పరిమాణం | గడువు తేది |
|---|---|---|---|---|
| 01 | 97185940సి | ఆర్‌డిఎస్‌ఓ డిఆర్‌జి వలె పూర్తి ఫిట్టింగ్ అమరికతో స్థిరమైన స్టీల్ చెత్తతొట్టి సమకూర్చుట. నెం. సిజి- 13031 చెత్తతొట్టి మరుగుదొడ్డి యొక్క బయో ట్యాంక్ ఫిట్డ్ కోచ్‌లు డివిజన్ ఓవర్ బిబ్ టాయిలెట్ సిస్టం యొక్క మంచి పనితీరును మెరుగుపర్చడానికి. ఎ అనుబంధంతో ఉండేటట్టుగా చేరుకోవడం. | 1480 నెం.లు | 21.01.2020 |

గమనిక : 1. అమ్మకందారులు పూర్తి వివరాలను ఐఆర్ఇపిఎస్ సైట్ www.ireps.gov.in లో డౌన్ లోడ్ చేసుకొనవచ్చును. 2. మాన్యువల్ ఆఫర్లు అంగీకరించబడవు 4020/19

వినియోగదారులకు చిరునవ్వుతో సేవలు



**రక్షణ మంత్రిత్వ శాఖ**

**నావల్ డాక్‌యార్డు, విశాఖపట్నం**

**(టెలిఫోన్: 0891 2816350, 6366 ఫ్యాక్స్: 0891 2816688)**

**ఇ-టెండరు ప్రకటన**

కోటింగ్ నెం. **ఆర్‌పివైపి/ఆర్‌టిసి/17-18/165**

1. ఎన్‌డి(వి) వద్ద పిజిఎస్ విభాగానికి 10 టన్నుల డబుల్ గిర్డర్ ఈట్ క్రేన్‌ల సరఫరా మరియు సంస్థాపన, పరీక్ష ఇ-ప్రొక్యూర్‌మెంటు ద్వారా డిజిటల్‌గా మూసివేయబడిన టెండర్లను ఆరంభం కోసం ఆహ్వానించారు.

2. ఇ-టెండరు డాక్యుమెంట్లు వెబ్‌సైటు: **WWW.DEFPROC.GOV.IN** నుంచి డౌన్‌లోడ్ చేసుకోగలరు. ధరావత్తు జమ క్రింద **రూ. 4,32,000/-**లకై ఏదేని జాతీయ బ్యాంకు నుంచి తీసిన డిమాండ్ డ్రాఫ్టును ఆఫ్‌లైను డాక్యుమెంటుతో జతచేసి పంపవలెను.

3. **ప్రి-బిడ్డు సమావేశం:** ఎమ్‌డిఎస్ విభాగము వద్ద 20 డిసెంబరు 19/1030 గం.లకు **ఎండిఎస్ విభాగం వద్ద** టెండర్లు వేయదలచు సంస్థలు ప్రి-బిడ్డు సమావేశానికి హాజరు కాగలరు. సమావేశమునకు హాజరు కానిచో సంస్థలు టెండరులో పాల్గొనేందుకు అనర్హులు.

4. ఆఫ్‌లైను సీలు చేసిన టెండర్లు **"ఎమ్‌వైపి"** అన్ని మార్కు చేసి నేవల్ డాకుయార్డు విశాఖపట్నం యొక్క విజయ్‌నగర్ గేటు వద్ద గల బాక్సులో వేయుటగాని లేదా ఈ కార్యాలయానికి **04 జనవరి 20 (1830 గం.లు)** లోపు చేరేలా రిజిష్టరు పోస్టు ద్వారా పంపగలరు.

**davp 10702/11/0215/1920** **డిజిఎమ్ (ఆర్‌పి)**



**రక్షణ మంత్రిత్వ శాఖ**

**నావల్ డాక్‌యార్డు, విశాఖపట్నం**

**(టెలిఫోన్: 0891 2816350, 6366 ఫ్యాక్స్: 0891 2816688)**

**ఇ-టెండరు ప్రకటన**

కోటింగ్ నెం. **ఆర్‌పివైపి/ఎస్ఇఆర్/19-20/162**

1. ఒక సంవత్సరం కాల వ్యవధిలో ఎన్‌డి (వి) వద్ద హెచ్‌ఆర్‌టిడి డిపార్ట్‌మెంట్ యొక్క హిందీ ట్రాన్స్‌లేటర్స్ ఎన్‌ఓఎస్ 03 కోసం డిజిటల్ సీల్డ్ టెండర్లు సేవలను ఇ-ప్రొక్యూర్‌మెంటు ద్వారా తీసుకోవటానికి ఆహ్వానించబడ్డాయి.

2. ఇ-టెండరు డాక్యుమెంట్లు వెబ్‌సైటు: **www.defproc.gov.in** నుంచి డౌన్‌లోడ్ చేసుకోగలరు. ధరావత్తు జమ క్రింద **రూ. 21,000/-**లకై ఏదేని జాతీయ బ్యాంకు నుంచి తీసిన డిమాండ్ డ్రాఫ్టును ఆఫ్‌లైను డాక్యుమెంటుతో జతచేసి పంపవలెను.

3. **ప్రి-బిడ్డు సమావేశం:** ఎమ్‌డిఎస్ విభాగము వద్ద 20 డిసెంబరు 19/1030 గం.లకు **ఎండిఎస్ విభాగం వద్ద** టెండర్లు వేయదలచు సంస్థలు ప్రి-బిడ్డు సమావేశానికి హాజరు కాగలరు. సమావేశమునకు హాజరు కానిచో సంస్థలు టెండరులో పాల్గొనేందుకు అనర్హులు.

4. ఆఫ్‌లైను సీలు చేసిన టెండర్లు **"ఎమ్‌వైపి"** అన్ని మార్కు చేసి నేవల్ డాకుయార్డు విశాఖపట్నం యొక్క విజయ్‌నగర్ గేటు వద్ద గల బాక్సులో వేయుటగాని లేదా ఈ కార్యాలయానికి **03 జనవరి 20 (1230 గం.లు)** లోపు చేరేలా రిజిష్టరు పోస్టు ద్వారా పంపగలరు.

**davp 10702/11/0214/1920** **డిజిఎమ్ (ఆర్‌పి)**

# విజయభాను సంపాదకీయం

## ఆందోళనకరంగా వాతావరణం

వాతావరణ మార్పు వల్ల వచ్చే భూగోళంపై మానవాళి నశించే ప్రమాదం పొంచి ఉన్నా, వివిధ దేశాలు ఇటీవల మాడ్రిడ్‌లో జరిగిన కాప్- 25 సమావేశంలో ఏకాభిప్రాయానికి రాలేకపోవడం ఆందోళనకరం. వాతావరణ మార్పును అరికట్టడం కోసం సాగిన ఈ చర్చలు శుక్రవారంతోనే ముగియాల్సింది. కానీ ఏదో ఒక ముందడుగు పడకపోతుందా అనే ఆశకొద్దీ రెండురోజులు పొడిగించారు. వాతావరణ మార్పుపై జరిగిన సమావేశాల్లోకెల్లా అత్యంత సుదీర్ఘ చర్చలివి, అయినా ఫలితం లేకపోయింది. ఏదో ఒరగబెట్టినట్టు మొక్కుబడిగా ఒక ప్రకటన విడుదల చేశారు. చరిత్రాత్మకమైన 2015 ప్యారిస్ ఒప్పంద లక్ష్యాలకు అనుగుణంగా గ్రీన్‌హౌజ్ గ్యాస్‌లను తగ్గించవలసిన తక్షణ అవసరం ఏర్పడ్డదని 200 దేశాలు తుది ప్రకటనలో పేర్కొన్నాయి. వాతావరణ మార్పు వల్ల బాధపడుతున్న పేద దేశాలను ఆదుకోవాలనే కంటి తుడుపు మాటలు కూడా ఈ ప్రకటనలో ఉన్నాయి. కానీ అందుకు నిధుల కేటాయింపు లేదు. తాము వచ్చే ఏడాది నాటికి ఏమేర గ్రీన్ హౌజ్ ఉద్గారాలలో కోత విధిస్తామనే హామీ అంతకన్నా లేదు. ప్యారిస్ ఒప్పందం కుదిరిన తరువాత నుంచి ఇప్పటి వరకు వాతావరణ మార్పునకు సంబంధించిన పరిశోధనలు భారీ ఎత్తున సాగాయి. ప్రపంచవ్యాప్తంగా వందలాది మంది శాస్త్రవేత్తలు భిన్న కోణాల్లో నిర్దిష్ట పరిశోధనలు చేసి భూగోళం వేడెక్కుతుండటం వల్ల జరిగే ప్రమాదాలను నిక్కచ్చిగా వెల్లడించారు. మానవాళి ఈ విపత్తు నుంచి బయటపడాలంటే ప్రపంచదేశాలు ప్యారిస్ ఒప్పందం లక్ష్యాలకు అనుగుణంగా నడక ప్రారంభించాలనీ, వచ్చే ఏడాది నాటికే తమ లక్ష్యాలవైపుగా చర్యలు తీసుకోవాలని శాస్త్రవేత్తలు కోరుతున్నారు. అయినా ఒక్క అడుగుకూడా ముందుకు పడకపోవడం శోచనీయం. వాతావరణ మార్పు చర్చల్లో ప్రధాన వివా దం కార్బన్‌ట్రేడింగ్‌పై జరుగుతున్నది. స్వచ్ఛ అభివృద్ధి విధానాలను అవలంబిస్తున్న దేశాలకు కార్బన్ క్రెడిట్స్ ఉంటాయి. కాలుష్యాన్ని వెలువరిస్తున్న పారిశ్రామిక దేశాలలోని సంస్థలు తమ ఉద్గారాలను తగ్గించుకోవాలె. అది సాధ్యం కాకపోతే కార్బన్ పన్ను చెల్లించాలె. అయితే ఇందుకు ప్రత్యామ్నాయంగా కార్బన్ క్రెడిట్ విధానానికి క్యోటో ఒప్పందం వెలుసుబాటు కల్పించింది. స్వచ్ఛ అభివృద్ధి విధానాలను అవలంబిస్తున్న దేశాలు పొందిన క్రెడిట్స్‌ను కొనుక్కోవడం ద్వారా ఆ మేరకు కాలుష్యకారక ఉత్పత్తులను కొనసాగించవచ్చు. తాము స్వచ్ఛ అభివృద్ధి విధానాలను అవలంబించుకోవడం ద్వారా పొందిన గత క్రెడిట్స్‌ను సొమ్ము చేసుకోవడానికి అనుమతించాలనే వర్ధమానదేశాల డిమాండ్‌ను పారిశ్రామిక దేశాలు అనుమతించడం లేదు. ప్యారిస్ ఒప్పందంలోని ఆరవ అధికరణం కింద ఉన్న ఈ అంశంపై ఏకాభిప్రాయం కుదురకపోవడంతో వాయిదా వేశారు. ఈ సమావేశాలలో కూడా ఈ వివాదం తెగలేదు. దీంతో కార్బన్ మార్కెట్స్‌కు సంబంధించిన చర్చలు వచ్చే ఏటికి వాయిదా పడ్డాయి. అయితే ఈ కార్బన్ క్రెడిట్ విధానమే లోప భూయిష్టమైనదనే వాదనలు ఉన్నాయి. కార్బన్ క్రెడిట్స్ కొనుక్కోవడం ద్వారా పారిశ్రామికదేశాలలోని సంస్థలు మరింత ఎక్కువగా ఉద్గారాలు వెలువరిస్తున్నాయి. మరోవైపు ఇతర దేశాలలో ఉద్గారాలు తగ్గుముఖం పట్టడం లేదు. అందువల్ల ప్రత్యామ్నాయమార్గాలు చూపకుండా గ్రీన్ హౌజ్ ఉద్గారాలను తగ్గించాలని నిర్దేశించడమే ఉత్తమ విధానం. గ్రీన్ హౌజ్ గ్యాసెస్ ఇప్పుడున్న రీతిలో వెలువడితే శతాబ్దాంతానికి భూగోళ వాతావరణం మూడు నుంచి నాలుగు డిగ్రీల మేర అదనంగా వేడెక్కుతుంది. ఇప్పటికే సముద్ర మట్టాలు పెరుగడం మొదలుకొని భయంకర తుఫానుల వంటి ప్రకృతి వైపరీత్యాలను చవి చూస్తున్నాం. భూగోళం ఇంకా వేడెక్కుతూ పోతే అనేక అరిష్టాలు దాపురిస్తాయి. అందువల్ల ఈ భూగోళ వాతావరణ మార్పును 1.5 డిగ్రీల దగ్గరనే కట్టడి చేయడానికే ఈ ప్రయత్నమంతా. బడుగుదేశాలు, పర్యావరణవేత్తలు ఇదే కోరుతున్నారు. కానీ అభివృద్ధి చెందిన దేశాలే సహకరించడం లేదు. వాతావరణ మార్పుకు కారణమైన వాయువులు వెలువరించింది పారిశ్రామిక దేశాలే. ఇంకా ఇప్పటికీ ఈ దేశాలే ప్రధాన కారణం. అందుకు బాధ్యత వహించి భారం వహించాలన్న ప్రతిపాదనను మాత్రం పారిశ్రామిక దేశాలు ఆమోదించడం లేదు. ప్రత్యేకించి అమెరికా మొండిగా వ్యవహరిస్తున్నది. అమెరికాతో అంటకాగుతున్న ఆస్ట్రేలియా, బ్రెజిల్, సౌదీ అరేబియా నాయకులు ఇదే బాట లో నడుస్తున్నారు. వాతావరణ మార్పును అరికట్టడానికి గత ఏడాదిగా చర్యలు తీసుకున్న దేశాలలో అమెరికా అట్టడుగున ఉండటం గమనార్హం. ట్రంప్ అమెరికా అధ్యక్ష పదవిని స్వీకరించిన తరువాత పర్యావరణానికి విఘాతం కలిగే అనేక నిర్ణయాలు తీసుకున్నారు. ప్యారిస్ ఒప్పందం నుంచి వైదొలుగాలని నిర్ణయించారు. పారిశ్రామికదేశాలు సహకరించ నంత వరకు వాతావరణ చర్చలు ముందుకుపోవడం సాధ్యం కాదు. వాతావరణ మార్పు సమావేశాలు మళ్ళా వచ్చే ఏడాది బ్రిటన్‌లో గ్రాస్‌గోవ్ (స్కాట్‌లాండ్) నగరంలో జరుగుతాయి.

# 'మా కొద్దీ తెల్ల దొరతనం' రచయిత గరిమెళ్ళ వర్ధంతి (డిసెంబర్ 18)



మాకొద్దీ తెల్ల దొరతనం గీత రచయిత గరిమెళ్ళ సత్యనారాయణ శ్రీకాకుళం జిల్లా ప్రియాగ్రహారంలో 1893 జులై 14న జన్మించారు. తల్లి సూరమ్మ, తండ్రి వెంకట నరసింహం. వీరి ప్రాథమిక విద్యాభ్యాసం ప్రియాగ్రహారం లో సాగింది. విజయ నగరం, మచిలీపట్నం, రాజమహేంద్ర వరం మొదలైన చోట్ల పై చదువులు చదివాడు. గంజాం కలెక్టర్ ఆఫీస్ లో గుమస్తాగా, విజయనగరంలో ఉపాధ్యాయునిగా పనిచేసారు. వీరు చిన్నప్పుడే మేనమామ కూతుర్ని వివాహం చేసుకున్నాడు. స్వాతంత్రోద్యమంలో, సహాయనిరాకరణోద్యమంలో పాల్గొన్నారు. ఈయన రాసిన దండాలు దండాలు భరతమాత.... అనే రెండు వందల చరణాలు గల పాట బ్రిటీషువారి దౌర్జన్యాలను ప్రతిఫలించింది. గరిమెళ్ళ సత్యనారాయణ స్వయంగా శారదా గ్రంథమాలను స్థాపించి స్వరాజ్య గీతాలు మొదటి భాగం(1921), రెండవ భాగం (1926) హరిజన పాటలు, బాల గీతాలు, భక్తిగీతాలు ప్రచురించారు. తిరుక్కురల్ ను ఛందోబద్ధంగా తెలుగులోకి అనువదించారు. హార్ట్ ఆఫ్ ది నేషన్, మదరిండియా వంటి ఆంగ్ల గ్రంథాలను రచించారు. పట్టాభి సీతారామయ్య ఆంగ్ల రచన ది ఎకనామిక్ కాంక్వెస్ట్ ఆఫ్ ఇండియా ను తెలుగులోకి అనువదించారు. కొన్నాళ్ళు పత్రికారంగంలో పనిచేశారు. ఫిబ్రవరి 9, 1921 న రాజమండ్రి కలెక్టర్ జి టి హెచ్ బ్రేకన్ గరిమెళ్ళ చేత మా కొద్దీ తెల్ల దొరతనం పాట పాడించుకుని భాష తెలియని నాకే ఈ పాట ఇంత ఆవేశం కలిగిస్తుంటే దేశీయుల్లో ఎంత ఉత్తేజం, తిరుగుబాటు కలిగిస్తుందో అని గరిమెళ్ళ ను అరెస్ట్ చేసి ఒక సంవత్సరం కఠిన జైలు శిక్ష విధించారు. ఈయన జైలులో ఉండగా 1923 జనవరిలో వీరి తండ్రి మరణించారు. క్షమాపణ చెపితే ఒదులుతామని అధికారులు తెలుపగా, సత్యనారాయణ క్షమాపణ చెప్పడానికి నిరాకరించి జైలులోనే ఉండిపోయారు. జైలులో ఉండగా తమిళ, కన్నడ భాషలు నేర్చుకున్నారు. తమిళ, కన్నడ గ్రంథాలను తెలుగులోకి అనువదించారు. స్వరాజ్య గీతాలు పుస్తకాన్ని నిషేధించి, రాజద్రోహం నేరం కింద 1922లో రెండేళ్ళు కఠిన జైలు శిక్ష విధించారు. గరిమెళ్ళ జీవనోపాధికోసం 1933లో మద్రాసు చేరుకున్నారు. అక్కడ గృహలక్ష్మి పత్రిక సంపాదకుడుగా ఉద్యోగంలో చేరారు.

తరువాత అక్కడ మానివేసి ఆచార్య రంగా వాహిని పత్రికలో సహాయ సంపాదకుడిగా చేరారు. కొద్దిరోజుల తరువాత ఆంధ్ర ప్రభ లో చేరారు. కొంతకాలం ఆనంద వాహిని కి సంపాదకుడిగా చేశారు. కొంతకాలం ఫ్రీలాన్స్ జర్నలిస్ట్‌గా జీవనం సాగించారు. అవసానదశలో దారిద్యంలో బాధలు పడి, దైన్య స్థితిలో 1952 డిసెంబర్ 18న మృతి చెందారు.



శ్రీకాకుళం జిల్లా కవిటి మండలం జగతి నుంచి బట్టి వానిపాలెం వరకు నూతన తారు రోడ్డు నిర్మాణం కోసం రూ.1.80 కోట్లు కేటాయించి, ఫైనాన్స్ అనుమతులు మంజూరు చేసి, టెండర్లు పూర్తి చేయించి రోడ్డు నిర్మాణానికి మార్గం సుగమం చేసిన రాష్ట్ర రోడ్లు భవనాల శాఖామంత్రి ధర్మాన కృష్ణదాస్ ను కలిసి ఇచ్ఛాపురం నియోజకవర్గానికి చెందిన వైసిపి ముఖ్య నాయకులు కృతజ్ఞతలు తెలిపారు. మంగళవారం సాయంత్రం వెలగపూడి సచివాలయంలోని మంత్రి చాంబర్లో ఇచ్ఛాపురం నియోజకవర్గ ఇన్చార్జి పిరియా సాయిరాజ్, నర్తు రామారావు, నర్తు నరేంద్ర, పూడి నేతాజీ, పాడుగు కామేష్, సాలీన ఢిల్లీ తదితరులు మంగళవారం సాయంత్రం కలిసారు.

# ప్రపంచంలోనే అతివృద్ధ దంపతుల 80 ఏళ్ల వివాహోత్సవం



న్యూఢిల్లీ: పెళ్లైన కొత్త జంటను దీవించేప్పుడు పిల్లా పాపలతో నూరేళ్లు వర్ధిల్లండి అని అంటుంటారు. నిజానికి మనిషి సగటు జీవితమే నూరేళ్లు లేదు. మరి నూరేళ్ల దాంపత్యం ఉంటుందా? అని కొందరు కొంటెగా ప్రశ్నించవ్చు. అయితే అది భారతీయ సంప్రదాయంలోని ప్రేమ-ఆప్యాయతల దీవెననే విషయం తెలియంది కాదు. అయితే ఓ జంట దాంపత్యం నూరేళ్లు పూర్తి కాలేదు కాని, వారి వయసు 100 దాటింది. భర్త జాన్ హెడర్సన్ వయసు 106, భార్య ఛార్లెట్ వయసు 105.

అమెరికాలోని టెక్సాస్‌లో నివాసం ఉంటున్న ఈ వృద్ధ దంపతులు 80 ఏళ్ల వివాహ వార్షికోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. వీరిద్దరి వయసు నూరేళ్లు నిండి ఐదేళ్లు గడిచిపోయింది. ప్రస్తుతం గిన్నీస్ బుక్‌లో అత్యంత వృద్ధ దంపతులుగా నమోదు అయ్యారు. ఈ మధ్యే జరిగిన వీరి వివాహ వార్షికోత్సవానికి స్నేహితులు, బంధు మిత్రులు హాజరయ్యారు.

ఎనిమిది దశాబ్దాలు దాటిన వీరి వివాహ బంధంపై అందరూ హర్షం వ్యక్తం చేశారు.

# కవి సమయం

## "అభినవ గీతాంజలి"

'శ్రమ'కు తగిన మూల్యం లభించే రోజు
శ్రామిక జీవితాల్లో సిరికాంతులు మెరిసే రోజు
పల్లె గుండెల్లో మల్లెలు విరిసే రోజు
సంపూర్ణ గ్రామీణ వికాసం సాధించిన రోజు
నేలను నమ్మిన రైతన్నల బతుకుల్లో
ఆశల హరివిల్లులు చిగురించే రోజు
పారంపర్య వృత్తుల ప్రాభవం పెరిగే రోజు
కళలకు ఆదరణ పెరిగే రోజు
కులమత వర్గ విభేదాల్లేని సామరస్యపురోజు
సంకుచిత భావాలు పొడసూపని రోజు
ధరల దాడి లేని రోజు
అలజడులు... ఆపదలు దరి చేరని రోజు
అంటరాని కంటపడని వ్యాధులు సోకని రోజు
అందరికీ ఆరోగ్యం అందే రోజు
ప్రశాంత చిత్తంతో మనగలిగే రోజు
ఓ పరమాత్మా! మానవాళికి అనుగ్రహించు!

...కె.వి.ఎస్. నరసింహం

# పంచాంగం

మాసం : మార్గశిర ; తిథి : సప్తమి రా.12.33; పుబ్బ రా.1.33; ఉ.వ.10.36ల 12.06. | బుధవారం 18-12-2019

a **మేషం** : సాంఘిక, బంధుమిత్రాదులయందు అన్యోన్యత తగ్గును. బంగారు వ్యాపారులకు అనుకోని సమస్యలు ఎదురవుతాయి. వృత్తి పనివారు ఇబ్బందులకు గురవుతారు. దూర ప్రయాణాలు ఫలించవు. ఆరోగ్యం విషయంలో చికాకులు ఎదుర్కొంటారు. b **వృషభం** : మిత్ర సహాయములతో మీ పనుల్లో పురోభివృద్ధి పొందుతారు. కాంట్రాక్టుదారులకు ఆందోళనలు కొన్ని సందర్భములందు ధన నష్టము సంభవించును. సినీరంగ పరిశ్రమల్లోని వారికి చికాకులు, ఒత్తిడి అధికం అవుతుంది. ప్రభుత్వ మూలక ఇబ్బందులు ఎదుర వుతాయి. ప్రయాణాల లక్ష్యం నెరవేరుతుంది. C **మిథునం** : నిరుద్యోగులకు నిరుత్సాహం తప్పదు. వృత్తి వ్యాపారాలు అనుకూలంగా సాగుతాయి. విద్యార్థులు ప్రేమ వ్యవహారాలకు దూరంగా ఉండటం మంచిది. చిన్నతరహా పరిశ్రమల వారికి సంతృప్తి. ఏకాగ్రతతో కృషి చేసినట్లయితే మీ ఆశయం తప్పక నేరవేరుతుంది. ఆకస్మిక ఖర్చులు ఎదురవుతాయి. స్త్రీలకు బంధువర్గాల నుంచి ఒత్తిడి, మొహమాటాలను ఎదుర్కొంటారు. d **కర్కాటకం** : నూతన వ్యాపారులకు శ్రీకారం చుడతారు. వ్యవసాయదారులు పంటల్లో లాభాలు గడిస్తారు. బంగారు వ్యాపారులకు అనుకోని సమస్యలు ఎదురవుతాయి. మీ ఉన్నతిని చాటుకునే ఉద్దేశ్యంతో ధనం విరివిగా వ్యయం చేస్తారు. బంధు మిత్రు లతో కలిసి విందులు, వినోదాలలో పాల్గొంటారు. విదేశీ ప్రయత్నాలు అనుకూలిస్తాయి. e **సింహం** : తల, కాళ్లు, చేతులు, నరాలకు సంబంధించిన చికాకులు అధికం అవుతాయి. వివాహ విషయంలో ఆలస్యం అవుతుంది. వాహనయోగం పొందుతారు. పాత మిత్రుల కలయికతో గత అనుభవాలు జ్ఞప్తికి వస్తాయి. ఆస్తి వ్యవహారాలలో సోదరీ సోదరుల నుంచి చికాకులు తప్పవు. ప్రముఖుల కలయిక సాధ్యం కాదు. f **కన్య** : చిన్నారుల విషయంలో పెద్దలుగా మీ బాధ్యతలను నిర్వర్తిస్తారు. పూర్వ మిత్రుల కలయిక మీకు ఎంతో సంతృప్తినిస్తుంది. స్పెక్యులేషన్ కలసిరాగలదు. నిరుద్యోగులు చేపట్టిన ఉపాధి పథకాలలో రాణిస్తారు. ఆధ్యాత్మిక విషయాలపట్ల ఆసక్తి పెంచుకుంటారు. కుటుంబ సమస్యల నుంచి బయటపడతారు. g **తుల** : బ్యాంకులు ఆర్థిక సంస్థలతో పనులు పూర్తవుతాయి. విద్యాసంస్థలలో వసతి లభిస్తుంది. ప్రియతము లను కలుసుకుంటారు. కొత్త ప్రాజెక్టులు చేపడతారు. ఉద్యోగంలో మానసిక అశాంతి, చికాకులు సంభవిస్తాయి. భాగస్వామిక వ్యాపారాలు, జాయింట్ వెంచర్లు లాభసాటిగా సాగుతాయి. చేతివృత్తులు, చిరు వ్యాపారులకు అశాజనకం. h **వృశ్చికం** : గృహోపకరణాలు, వాహనం, విలువైన వస్తువులు అమర్చు కుంటారు. రావలసిన ధనంలో కొంత మొత్తం అందుకుంటారు. మీ యత్నాలను కొంత మంది నీరుగార్చేందుకు యత్నిస్తారు. దూరపు బంధువుల నుంచి అందిన ఆహ్వానం ఆశ్చర్యం కలిగిస్తుంది. ప్రముఖులకు కానుకలు సమర్పించి ప్రసన్నం చేసు కుంటారు. **ధనుస్సు** : మీ ఆలోచనలు, పథకాలు కార్యరూపం దాల్చు తాయి. వ్యాపారాభివృద్ధికి చేపట్టిన పథకాలు, ప్రణాళికలు మంచి ఫలితాల నిస్తాయి. కీలకమైన వ్యవహారాలలో మెలకువ వహించండి. రుణయత్నాలలో ఆటంకాలు తొలగిపోయి రావలసిన ధనం చేతికి అందుతుంది. మీ ఆలోచనలు, పథకాలు గోప్యంగా ఉంచండి. అనుకున్న పనులు సకాలంలో పూర్తి కాగలవు. j **మకరం** : సమయానికి కావలసిన వస్తువు కనిపించకపోవచ్చు. మీ ఆగ్రహావేశాలు అదుపులో ఉంచుకోవటం మంచిది. చెల్లింపులు,మెలకువ వహించండి. నిర్మాణ పనులు, మరమ్మతులలో ఏకాగ్రత వహించండి. అనుకున్న పనులు ఒక పట్టాన పూర్తి కావు. k **కుంభం** :చేపట్టిన పనులు కొంత ఆలస్యంగానైనా సంతృప్తికరంగా పూర్తి కాగలవు. ఊహించని ఖర్చులు, తప్పనిసరి చెల్లింపుల వల్ల ఒకింత ఒడిదుడుకులు తప్పవు. నిరుద్యోగులకు ఇంటర్వ్యూలు, రాత పరీక్షలలో మెలకువ అవసరం. L **మీనం** :ఆరోగ్యంలో తగు జాగ్రత్తలు అవసరం. బ్యాంకింగ్ పనులు మందకొడిగా సాగుతాయి.

# తెలుగువారి మహావిష్ణువు శ్రీకాకుళేశ్వరస్వామి



## సంకీర్తన

ఆంధ్ర వల్లభుడు... ఆంధ్ర నాయకుడు... ఆంధ్ర మహా విష్ణువు... ఇంకా మరెన్నో పేర్లతో భక్తుల పూజలందు కుంటు న్నాడు శ్రీకాకు ళేశ్వర స్వామి. కలియుగంలో పాపభారం తగ్గించేందుకు ఈ స్వామి ఆవిర్భవించాడని భక్తుల విశ్వాసం. కృష్ణాజిల్లాలోని ఈ క్షేత్రానికి చారిత్రకంగానూ పౌరాణికంగానూ ఎంతో ప్రాధాన్యముంది.శ్రీకాకుళేశ్వరస్వామి... కృష్ణా జిల్లా ఘంటసాల మండలంలోని శ్రీకాకుళం గ్రామంలో కొలువై ఉన్నాడు. ప్రసిద్ధి చెందిన 108 పుణ్యక్షేత్రాల్లో ఇది 57వదిగా చెబుతారు. శ్రీకాకుళంలో స్వామివారు స్వయంభువుగా వెలసి పాపాలను హరిస్తున్నాడని భక్తుల నమ్మిక. ఈ శ్రీకాకుళ క్షేత్రం సాక్షాత్తూ బ్రహ్మదేవుని ప్రయత్నం మేరకే ఉద్భవిం చిందని పురాణ కథనం. కలి యుగంలో రోజురోజుకీ పాపాలు పెరిగిపోతున్నాయని దేవత లంతా వ్యాకులత చెందారట. వాళ్లంతా చతుర్ముఖ బ్రహ్మతో సహా భూలోకానికి వచ్చి ఒక ప్రదేశంలో మహావిష్ణువు కోసం తపస్సు ప్రారంభించారు. ఆ తపస్సుకి మెచ్చి మహావిష్ణువు ప్రత్యక్షం కాగా... 'భూలోకంలో ఈ ప్రాంతంలోనే మీరు కొలువై ఉండి భక్తుల పాపాలను హరించాలని' వారు కోరారట. అందుకు నారాయ ణుడు సమ్మతించడంతో చతుర్ముఖ బ్రహ్మ స్వయంగా శ్రీమహా విష్ణువును అక్కడ ప్రతిష్ఠించాడట. బ్రహ్మకు ఆకులమైనందుకు కాకుళమని పేరు వచ్చిందనీ శ్రీహరి ఆచోటనే ప్రతిష్ఠితు డైనందుకు కాకుళేశ్వరుడిగా కీర్తినొందాడని పురాణ కథనం. ఉపనిషత్తుల ప్రకారం బ్రహ్మ, విష్ణు, మహేశ్వరులకు వరుసగా సంస్కృత, ఆంధ్ర, ప్రాకృత భాషలు అత్యంత ప్రియమైనవి. ఆంధ్రభాషపై ప్రీతిగల మహావిష్ణువే శ్రీకాకుళంలో కొలువు దీరాడనీ పురాణోక్తి. ప్రాచీనకాలంలో ఇక్కడికి సమీపంలోనున్న నదీమార్గాన వ్యాపారాలు జరుగుతుండేవి. దారినపోయే నావి కులు ఈ ప్రాంతానికి వచ్చి స్వామిని దర్శించుకుని వెళ్లేవారట. వాళ్లంతా ఈ ప్రాంతాన్ని సిరికొలను, సిరికికొలను అని పిలిచేవారట. అదే కాలక్రమేణా శ్రీకాకుళంగా మారిందని చెబుతారు. క్రీస్తుపూర్వం నాలుగో శతాబ్దంలోనే ఇక్కడ స్వామికి ఆలయం ఉండేదట. ఆపై ఇక్కడి స్వామి అదృశ్యమైపోయాడట. దాదాపు వెయ్యేళ్లపాటు ఎవ్వరికీ కనిపించలేదట. ఆ తరువాత కొన్నాళ్లకి... ఒరిస్సా పాలకుడ్కెన అంగపాలుడి ప్రధానమంత్రి నరసింహవర్మ ఓసారి కాంచీపురానికి బయలుదేరాడు. మార్గమధ్యంలో కృష్ణా తీరానున్న శ్రీకాకుళానికి వచ్చాడు. ఈ క్షేత్ర మహిమ తెలుసు కుని, అదృశ్యమైన విగ్రహం ఎక్కడుందో కనిపెట్టి పునఃప్రతిష్ట చేయాలని నిర్ణయించుకున్నాడట. దానికోసం ఎన్నో గ్రామాల్లో వెతికినా ప్రయోజనం లేకపోవడంతో తీవ్ర నిరాశకు గురయ్యాడట. ఓరోజు రాత్రి స్వామి ఆయన కలలో కనిపించి వేమశర్మ అనే బ్రాహ్మణుడి ఇంటి ఆవరణలో ఉన్నానని చెప్పాడట. వెంటనే నరసింహవర్మ ఆ ప్రాంతానికి వెళ్లి తవ్వ కాలు జరపగా విగ్రహం బయటపడింది. దాన్ని శ్రీకాకుళానికి తీసుకొచ్చి పునఃప్రతిష్ఠించినట్లు చెబుతారు.



రోజుకి రూ. 25/- మాత్రమే Size 1x3 Minimum 7 days
విజయభాను క్లాసిఫైడ్స్
సంప్రదించవలసిన ఫోన్ నెంబర్: 2564353, 2569004

FINANCE
ఒన్లీ రిటైర్డ్ పెన్షనర్లకు మాత్రమే
రూ. 30వేల నుండి 3 లక్షల వరకు
విశాఖ నుండి విజయవాడ వరకు
మధ్యలో ఎక్కడైనా సరే స్పాట్ ఫైనాన్స్
(with A/c Pay) చేయబడును.
JK అసోసియేషన్ సర్వీసెస్
Govt. Reg. No. 136/2009 (నో బ్రోకర్స్)
93969 99669

### పింఛన్ల డేటా వెరిఫికేషన్ త్వరితగతిన పూర్తి చేయాలి

శ్రీకాకుళం : పింఛన్ల డేటా వెరిఫికేషన్ త్వరితగతిన పూర్తి చేయాలని మండల అభివృద్ధి అధికారులను జిల్లా జాయింట్ కలెక్టర్ డా కె. శ్రీనివాసులు ఆదేశించారు.

**In the Honourable Court of the VII th Addl Dist Judge at Visakhapatnam.**
**OS 213/16**

**Between**
**V.Srinivasa Rao ...Plaintiff**
**And**
**V.Suryanarayana Murthy (died) ]**
**V.Bharadwaj ] ...Defendant**

**NOTICE**

**To**
**D2 : V.Bharadwaj**
**S/o.Late Suryanarayana Murthy**
**Kondakarla, Atchutapuram Mandal**
**Visakhapatnam Dist.**

Please take notice that the above named plaintiff have instituted the above suit against you. You are hereby summoned to appear in the above court in person or through a pleader duly instructed and the matter stands posted to **03-01-2020 at 10.30 AM** for your appearance in default of your appearance on that day the should will be heard and determined in your absence basing on the material available in the court.

**By court order**
**D.Dakshina Murthy**
**A.Srinivas**
**N.S. Mohan**
**Advocates**
**Visakhapatnam.**

## నేడు చెరకు రైతుల సంఘం రాష్ట్ర మహాసభను విజయవంతం చేయండి



విలేకర్ల సమావేశంలో మాట్లాడుతున్న ఏపీ రైతు సంఘం కన్వీనర్ వేచలపు కాసుబాబు

చోడవరం : పాయకరావుపేట శ్రీ ప్రకాష్ సౌధంలో ఈనెల 18 (నేడు) జరగబోయే చెరకు రైతుల సంఘం రాష్ట్ర ప్రథమ మహాసభ విజయవంతం చేయాలని ఏపీ రైతు సంఘం కన్వీనర్ వేచలపు కాసుబాబు పిలుపునిచ్చారు. చోడవరం పట్టణంలో సిపిఐ జిల్లా కమిటీ సభ్యులు రెడ్డిపల్లి అప్పలరాజుతో కలిసి మంగళవారం విలేకరుల సమావేశం నిర్వహిం చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో చెరకు రైతు పరిస్థితి అగమ్య గోచరంగా ఉందని, సాగుకు అయిన ఖర్చు, పెట్టుబడి రైతుకు రావడం లేదన్నారు. రాష్ట్ర ప్రభుత్వం తక్షణం స్పందించి చెరకుకు ప్రోత్సాహక ధర వెయ్యి రూపాయలు చెల్లించా లని, ఇతర సమస్యలు పరిష్కరిం చాలని డిమాండ్ చేశారు. పాయకరావుపేటలో నేడు జరిగే సభకు రైతులు హాజరై విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో శరగడం పరమేష్ తదితరులు పాల్గొన్నారు.

## ట్రాఫిక్ పోలీస్ ఔదార్యం



కంచరపాలెం : ఆర్అండ్బి కూడలి వద్ద నున్న రామన్న కోలని రోడ్డు మార్గం లో అటుగా వెళ్తున్న పాదచారునికి రహదారిపై ఒక కవర్ దొరికింది ఆకవర్లో విలువైన డాక్యుమెంట్లు ఉండటాన్ని గుర్తించిన వ్యక్తి అకవర్ ను సమీపంలో విదులు నిర్వహిస్తున్న ట్రాఫిక్ కానిస్టేబుల్ వీరేశ్వరావుకు కవర్ను అందజేశారు. కవర్లో 5000 వేల నగదు తో పాటుగా బ్యాంక్ కు సంబంధించి చెక్ లు వుండటంతో వాటి ఆధారంగా మురళీసన్యాసిరావు అనే వ్యక్తి వి గా గుర్తించిన కానిస్టేబుల్ వీరేశ్వరావు మురళీసన్యాసిరావు కు ఫోన్ చేసి అ కవరు తో పాటు నగదు ను అతడిగి అందజేశారు విశయం తెలుసుకున్న ట్రాఫిక్ సిఐ కృష్ణ కానిస్టేబులకు అభినందించారు.

ఈ కార్యక్రమములో ఎస్.కె రమేష్ సిబ్బందిలు పాల్గొన్నారు. ట్రాఫిక్ సిఐ కృష్ణ కానిస్టేబులకు అభినందించారు.

## విశాఖ ఉత్సవాలకు స్థానిక కళాకారుల నుండి దరఖాస్తులు ఆహ్వానం

### - దరఖాస్తులకు ఆఖరు తేదీ ఈ నెల 23వ తేదీ
### - విఎంఆర్డిఏ సెక్రెటరీ ఎ.శ్రీనివాస్

విశాఖపట్నం : ఈ నెల 28, 29 తేదీలలో నిర్వహించనున్న విశాఖ ఉత్సవాల్లో సాంస్కృతిక కార్యక్రమాలను ప్రదర్శిచడానికి స్థానిక కళాకారుల నుండి దరఖాస్తులు ఆహ్వానిస్తునట్లు విఎంఆర్డిఏ సెక్రెటరీ ఏ. శ్రీనివాస్ ఒక ప్రకటనలో తెలిపారు . డా.వై. ఎస్. ఆర్. సెంట్రల్ పార్క్ నందు విఎంఆర్డిఏ ఆద్వర్యంలో నిర్వహించు సాంస్కృతిక కార్యక్రమాలకు గాను ఉత్సాహవంతులైన కళాకారులు ఈనెల 23వ తేదీలోగా దరఖాస్తులు అందజేయాలన్నారు. . ఈ దరఖాస్తులను విఎంఆర్డిఏ కార్యాలయపు 5 వ అంతస్తులోనున్న జిల్లా పర్యాటక అధికారి కార్యాలయంలో లేదా 8 వ అంతస్తులో నున్న అక్కౌంట్స్ సెక్షన్ నందు గాని అందించలన్నారు. ఈ దరఖాస్తులను పరిశీలంచిన తరువాత ఎంపికైన బృందాలకు అవకాశం కల్పిస్తానన్నారు.

## శ్రీ సత్యదేవుని నిత్య అన్నదాన పథకానికి రూ.లక్ష విరాళం



అన్నవరం : తూ.గో.జిల్లా ప్రముఖ పుణ్యక్షేత్రము అన్నవరం శ్రీ వీరవేంకట సత్యనారాయణ స్వామివారి దేవస్థానంలో ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న నిత్య అన్నదాన పథకానికి విశాఖ పట్నం కు చెందిన డి.ఏ.యస్.గిరిజ రూ.1,00,000/- విరాళమును దేవస్థానం ఏఈవో ప్రసాద్ కు అందజేసి దీనిపై వచ్చు వడ్డీతో ప్రతీ సంవత్సరం మార్గశిరమాస బహుళ చతుర్థి నాడు గిరిజ,గౌరీశంకర్ ల పేరున అన్నదానం జరిపించవలసినదిగా కోరారు. ఈ సందర్భంగా దాతలను ఏఈవో ప్రసాద్ అభినందించారు.

## 9వ శానిటరీ సర్కిల్లో పారిశుధ్య పనులు తనిఖీ కార్యక్రమం



కాకినాడ : కాకినాడ నగరపాలక సంస్థ అదనపు కమిషనర్ సిహెచ్.నాగ నరశింహారావు మంగళవారం వారి బాహ్య విధులలో భాగంగా రాగంపేట లో 9వ శానిటరీ సర్కిల్లో పారిశుధ్యం పనులను తనిఖి చేసినారు. అదేవిధంగా ఆర్.ఎఫ్.ఐ.డి. ట్యాగ్లను ఇంటి ఇంటికి అమర్చు ప్రక్రియను స్వయంగా పరిశీలించారు. అదేవిధంగా ప్రతిరోజు సదరు ట్యాగ్ స్కానింగ్ ప్రక్రియ ను శానిటరీ ఇన్స్పెక్టర్ తన డివిజన్ నందు అన్ని ప్రాంతములలో పర్యటించి దగ్గర ఉండి పర్యవేక్షించ వలసినదిగా ఆదేశించినారు. అదే శానిటరీ సర్కిల్లో పారిశుధ్యం కొన్ని ప్రాంతంలలో సరిగా లేకపోవుట గమనించి తక్షణమే సదరు పనులును చేయించాలని ఆదేశములు జారీ చేశారు. ఈ పర్యటనలో సంభందిత సర్కిల్ శానిటరీ ఇన్స్పెక్టర్ జి.భీమచంద్రరావు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

## ఆర్టీసీ ఉద్యోగులను ప్రభుత్వంలో విలీనం చేయడంపై వైయస్ఆర్ నాయకులు సంబరాలు



అన్నవరం : తూ.గో.జిల్లా శంఖవరం మండలం అన్న వరం గ్రామం లోని ఆర్టీసీ బస్టాండ్ లో మంగళవారం ఆర్టీసీ ఉద్యోగులు స్థానిక వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలసి సంబరాలు జరుపుకున్నారు.రాష్ట్ర వ్యాప్తంగా ఆర్టీసీ లో పనిచేస్తున్న సుమారు 51, 488 కార్మికులను ప్రభుత్వం లో విలీనం చేస్తూ జగన్ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం పట్ల ఆనంద ఉత్సాహాలతో మితా యిలు పంచి పెట్టుకుని సంబరాలు చేసుకున్నారు. ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్రజా సంకల్ప యాత్రలో భాగంగా ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేస్తాం అని హామీ ఇచ్చి అన్న మాట ప్రకారమే నిలబెట్టుకున్నారని ఆర్టీసీ సిబ్బంది తెలిపారు.ఈ సందర్భంగా స్థానిక ఆర్టీసీ సిబ్బంది అందరికీ స్థానిక వైఎస్ఆర్ కాంగ్రెసు పార్టీ నాయకులు శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా స్థానిక వైయస్ఆర్ కాంగ్రెస్ నాయకులు కొండపల్లి.అప్పారావు మాట్లాడుతూ ఆర్టీసీ నష్టాల్లో ఉన్న సరే ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేస్తూ జనవరి ఒకటో తేదీ నుండి వాళ్లను ప్రభుత్వ ఉద్యోగులుగా అసెంబ్లీలో ప్రకటించిన జగన్మోహన్ రెడ్డి ఇచ్చిన మాట నిలబెట్టుకున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక వైఎస్ఆర్ సీపీ నాయకులు, కొండపల్లి.అప్పారావు,ధారా.వెంకటరమణ,దడాల.సతీష్,బివిస్వీ ప్రసాద్, బల్ల.బాబురావు,బత్తుల.రవి కుమార్,గొర్ల.బుజ్జి,బొబ్బిలి. వెంకన్న,పలివెల.కొండలరావు, కొలు.చిన్న,అమలాపురం. సత్తిబాబు తదితరులు పాల్గొన్నారు.

## సాంప్రదాయ నృత్య కళలను ప్రోత్సహించాలి

### - ద్రోణంరాజు శ్రీనివాస్



విశాఖపట్నం : అల్లిపురం వెంకటేశ్వర మెట్ట శ్రీ బలిగిరి ప్రసన్న వెంకటేశ్వర స్వామి వారి దేవస్థానంలో వాగ్దేవి సంగీత న ృత్య కళాపీఠం వారి ఆధ్వర్యంలో శ్రీ మహావిష్ణువుకు ప్రీతికరమైన ధనుర్మాసాన్ని పురస్కరించుకొని శ్రీ వేంకటేశ్వర స్వామివారిని స్వాగతిస్తూ శ్రీ వేంకటేశ్వరునికి న ృత్యార్చన పేరున అన్నమాచార్య సంకీర్తనకు కూచిపూడి న ృత్య ప్రదర్శన నిర్వహించినాము. ఈ కార్యక్రమాన్ని విఎంఆర్డిఎ చైర్మన్ ద్రోణంరాజు శ్రీనివాస్ జ్యోతిని వెలిగించి ప్రారంభించారు. అనంతరం ఆయన ప్రసంగిస్తూ మన భారతీయ సాంప్రదాయంలో భాగమైన సాంప్రదాయ న ృత్య కళలను ప్రోత్సహించాలన్నారు. వాగ్గేవి సంగీత నృత్య కళాపీఠం గత కొన్ని సంవత్సరాలుగా చేస్తున్న కళారంగ సేవలను ప్రశం సించారు. గౌరవ అతిథిగా శ్రీ వెంకటేశ్వర స్వామి వారి దేవస్థానం ఈఓ కె. పద్మావతి ప్రత్యేక ఆహ్వానితులుగా శ్రీ కనకమహాలక్ష్మి అమ్మవారి దేవస్థానం మాజీ చైర్మన్ వంకాయల సన్యాసిరాజు, ప్రముఖ ఆధ్యాత్మికవేత్త ఎం.వి. రాజశేఖర్, సంస్థ వ్యవస్థాపక అధ్యక్షురాలు ఘట్టి సీతాలక్ష్మి, సంస్థ కార్యదర్శి జి. వేదభాస్కరం తదితరులు పాల్గొని ప్రసంగించారు.

అనంతరం వాగ్గేవి సంగీత న ృత్య కళాపీఠం విద్యార్థినిలు అన్నమాచార్య సంకీర్తనలపై కూచిపూడి నృత్య ప్రదర్శన చేసి నృత్యార్చనను రక్తి కట్టించారు. ప్రోగ్రామ్ కన్వీనర్ ప్రముఖ ఆధ్యాత్మికవేత్త ఎం.వి. రాజశేఖర్ న ృత్యార్చనకు వ్యాఖ్యాతగా వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో సంస్థ అధ్య క్షులు ఘట్టి సీతాలక్ష్మి, కార్యదర్శి జి.వేదభాస్కరరావు, ప్రోగ్రామ్ కన్వీనర్ ప్రముఖ ఆధ్యాత్మికవేత్త ఎం.వి.రాజశేఖర్, ఆలయ అర్చకులు జి.రాఘవాచార్య స్వామి, దేవస్థాన సిబ్బంది అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## డిప్యూటీ తహసీల్దార్కి వినతిపత్రం

భీమునిపట్నం : భీమిలి మండలం అమనాంలో స్పందనలో ఇళ్లస్థలాలకు అర్హులుగా ప్రకటించినప్పటికీ తుదిజాబితాలో తమపేర్లు ఎందుకు తొలగించారో తెలియజేయాలని డిప్యూటి తహసీల్దార్ త్రినాద్ కు వినతిపత్రం అందజేసారు. వైకాపా నాయకులు మరగడ రఘురామరెడ్డి, కంబపు శివకుమార్ అద్వర్యంలో స్థానికులు వినతిపత్రం అందజేసారు.గ్రామంలో ఆర్థికస్థోమత కలిగి రెండేసి,మూడేసి ఇళ్లతోపాటు ఇంటి స్థలాలు ఉన్నవాళ్ల పేర్లు ఉండటంపై బాధితులు ఆవేదన వ్యక్తం చేసారు. స్పందనలో ఇంటిస్థలాలకు దరఖాస్తు చేసుకుంటే విఆర్ ఓ విచారణ చేసి స్థలాలకు అర్హులమని గుర్తించారన్నారు.వలంటీర్ల నియామకం అనంతరం మా జాబితా పక్కన పెట్టడం ఎంతవరకు సమంజసమని తెలిపారు. ఇందులో వేమలశ్రీను,గొర్పు భారతి, సంతోషి తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయ శిక్షణా సంస్థలో పూర్వ విద్యార్థుల కలయక



భీమునిపట్నం: స్థానిక జిల్లా ఉపాధ్యాయ శిక్షణా సంస్థ లో 1983-84 పూర్వ విద్యార్థుల కలయక సుమారు 35 సంవత్సారాలు తరువాత కలుసుకున్నారు.ఈ కార్యక్రమం లో అప్పటి గురువుగార్రైన మంతా సుబ్బారావుని ఘనంగా సత్కరించారు.ఈ బ్యాచ్ విద్యార్థులు అందరూ వివిధ రంగాల్లో ఉన్నత స్థితి లో ఉండడం వలన అప్పటి ఉపాధ్యాయులు సంతోషం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో డైట్ ప్రిన్సిపాల్ విజయ లక్ష్మి, ఉపాధ్యాయులు, ఆర్గనైజింగ్ కమిటీ సభ్యులు విజయకుమారి, గణపతి, పొట్టి శ్రీరాములు మున్సిపాల్ హైస్కూల్ హెచ్ ఎం సి హెచ్ సింహచలం తదితరులు పాల్గొన్నారు.

## నేడు సత్యదేవుని హుండీలు లెక్కింపు



అన్నవరం : తూ.గో.జిల్లా ప్రముఖ పుణ్యక్షేత్రము అన్నవరం శ్రీ వీరవేంకట సత్యనారాయణ స్వామివారి దేవస్థానం తాలూకా హుండీలు లెక్కింపు నేడు ఉదయం 7-30 ని.లకు లెక్కించుటకు, సదరు సొమ్మును బ్యాంకులో జమ చేయుటకు కార్య నిర్వహణాధికారి ఉత్తర్వులు మేరకు యావన్మంది భక్తులకు, గ్రామస్థులు తెలియజేయడమైనది.

## ముదిగొండ కోటేశ్వరరావు ఎడ్యుకేషన్ ఛారిటబుల్ ట్రస్ట్ వారిచే పండుగ బహుమతులు



అన్నవరం : తూ.గో.జిల్లా దుర్గాడ గ్రామానికి చెందిన లోవరాజు అమెరికా నందు ఉన్న తన మిత్రులు అందరితో కలసి ఒక చారిటబుల్ ట్రస్ట్ ఏర్పాటు చేసారు.ఈ ట్రస్ట్ వారు అన్నవరం పరిసర ప్రాంతాలలో చదువుచున్న విద్యార్థులకు తల్లి కానీ,తండ్రి కానీ,ఇరువురు కానీ లేని అనాధ పిల్లలకు వీరు అనేక సహయ సహకారములు అందిస్తున్నారు.ఇందులో భాగంగా మంగళవారం స్థానిక జిల్లా పరిషత్ పాఠశాలలో చదువుచున్న తల్లిదండ్రులు లేని విద్యార్థులకు జూన్ 12వ తేదీన స్కూలు బ్యాగులు, పెన్నులు, పుస్తకములు పంపిణీ చేశారు.

తదనంతరం మెరిట్ విద్యార్థుల కోసం ప్రతీ సంవత్సరం రూ.500/- బహుమతిని అందజేశారు.ప్రస్తుతం ప్రతీ విద్యార్థికి పండుగ బహుమానముగా ఒక జత చెప్పులు,ఒక జత బట్టలు చొప్పున 31 మంది విద్యార్థులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానో పాధ్యాయుడు రెడ్డి,రవి మాష్టారు,శర్మ,సీతామహాలక్ష్మి ,మూర్తి తదితరులు పాల్గొని ట్రస్ట్ సభ్యులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

## ఆదిత్య బిజినెస్ స్కూల్ నందు నిర్వహించిన
# వినియోగదారుల అవగాహనా సదస్సునకు విశేష స్పందన






విశాఖపట్నం : స్థానిక రేసపువానిపాలెంలో గల ఆదిత్య బిజినెస్ స్కూల్ నందు వినియోగదారుల హక్కులపై అవగాహనా సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కన్స్యూమర్ రైట్స్ ఆర్గనైజేషన్‌కు చెందిన వికాస్ పాండే, వినియోగదారుల జాగురుకతను గూర్చి మాట్లాడారు. కార్యక్రమానికి విచ్చేసిన విశాఖ జిల్లా కన్స్యూమర్ ఫోరమ్ కోర్టు జడ్జి సూర్య భాస్కరి మాట్లాడుతూ న్యాయపరమైన సలహాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ ఫుడ్ కంట్రోలర్ నందాజీ మాట్లాడుతూ వివిధ కల్తీలను పసిగట్టడం ఎలాగో తెలియజేశారు. మెట్రాలజీ విభాగానికి చెందిన రామారావు, తూనికలు మరియు ప్యాకింగ్‌పరమైన అవగాహనలను కల్పించారు. ఇటువంటి అవగాహనా కార్యక్రమం తమ ప్రాంగణంలో నిర్వహించినందుకు కళాశాల ప్రిన్సిపాల్ డా.కె జగదీశ్వరరావు ధన్యవాదములు తెలుపుతూ అభినందించారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ కెజికె.పట్నాయిక్, పైడిరాజు, అధ్యాపక, అధ్యాపకేతర బృందం, ఎన్ఎస్ఎస్.వాలంటీర్లు మరియు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## పెండింగ్ కేసులు సత్వరం పరిష్కరించాలి
## నర్సీపట్నం ఏఎస్పీ రిషాంత్‌రెడ్డి



మాట్లాడుతున్న ఏఎస్పీ రిషాంత్‌రెడ్డి

గొలుగొండ : పెండింగ్ కేసులను సత్వరమే పరిష్కరించాలని నర్సీపట్నం ఏఎస్పీ వై.రిషాంత్‌రెడ్డి గొలుగొండ పోలీసులకు సూచించారు. మంగళవారం గొలుగొండ పోలీస్‌స్టేషన్‌ను సందర్శించారు. ఈ సందర్భంగా రికార్డులు తనిఖీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ స్టేషన్‌లో ఫిర్యాదులను తక్షణమే పరిష్కారం చూపాలన్నారు. జిల్లాలో గంజాయి అక్రమ రవాణా జరగకుండా నిఘా చర్యలు చేపట్టామన్నారు.

దొంగతనాలు, జూదాలు జరగకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రధాన కూడలిలో సిసి కెమెరాలను ఏర్పాటు చేస్తామన్నారు. ఇసుక అక్రమ రవాణా చేస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు.

ఆయన వెంట నర్సీపట్నం రూరల్ సిఐ కె.అప్పలనాయుడు, ఎస్సై నారాయణరావు ఉన్నారు.

## ఆన్‌లైన్ ద్వారా నెంబర్ స్టేట్‌మెంట్ తయారీలో డి.డి.ఒలదే ప్రాముఖ్యత

- జిల్లా ఖజానా ఉపసంచాలకులు టి.శివరామప్రసాద్



విశాఖపట్నం : 2020-2021 ఆర్థిక సంవత్సరపు నెంబర్ స్టేట్ మెంట్ ఆన్ లైన్ ద్వారా డిసెంబరు 20 వ తేదీ లోపు సమర్పించాలని జిల్లా ఖజానా ఉపసంచాలకులు టి.శివరామప్రసాద్ తెలిపారు. జిల్లాలో గల ప్రభుత్వ శాఖల డ్రాయింగ్ అధికారులు మరియు సంబంధిత సిబ్బందికి మంగళవారం ఉదయం జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో నెంబర్ స్టేట్ మెంట్ తయారీ పై అవగాహన సదస్సును నిర్వహించారు.

ఈ సందర్భముగా ఆయన మాట్లాడుతూ నెంబరు స్టేట్ మెంట్ నందు సిబ్బంది వివరాలు, బడ్జెట్ వివరాలను నమోదు చేయునప్పుడు తగు జాగ్రత్తలు తీసుకొని తయారు చేయాలన్నారు. ఒకసారి సబ్ మిట్ చేసిన తరువాత మరల మార్పులు చేయడం వీలు పడదన్నారు. ఈ కార్య క్రమంలో సహాయ సంచాలకలు సుగుణాకరరావు, ఎ.టి.ఒ.లు, లక్ష్మీ సుభాషిణి, నారాయణరావు, వెంకటేశ్వరరావు ఇతర ఖజానా కార్యాలయ సిబ్బంది, జిల్లాలో గల అన్ని ప్రభుత్వ శాఖల అధికారులు, సిబ్బంది పెద్దఎత్తున పాల్గొన్నారు.

## నర్సీపట్నం డివిజన్‌లోని అంగన్వాడీ నియామకాలు వాయిదా

- త్వరలో ప్రకటిస్తామన్న ఐసిడిఎస్ పిడి సీతామహాలక్ష్మి, సిడిపివోలు జి.వి.రమణి, శాంతిప్రియ
- వెబ్‌సైట్ ఓపెన్ కాకపోవడంతో ఎమ్మెల్యేలకు మొర పెట్టుకున్న అంగన్వాడీ పోస్టుల ఆశావహులు

నర్సీపట్నం : జిల్లాలోని నర్సీపట్నం రెవెన్యూ డివిజన్ పరిధిలో గల నర్సీపట్నం, కోటవురట్ల, నక్కపల్లి, రావికమతం ఐసిడిఎస్ ప్రాజెక్టు పరిధిలోని అంగన్వాడి నియామకాలు వాయిదా వేస్తున్నట్లు జిల్లా ప్రాజెక్టు డైరెక్టర్ సీతా మహాలక్ష్మి తెలిపారని నర్సీపట్నం కోటవురట్ల సిడిపివోలు జి.వి. రమణి, శాంతి ప్రియ తెలిపారు. ఈనెల ఆరో తేదీన జారీచేసిన నోటిఫికేషన్ ప్రకారం 14 అంగన్వాడీ వర్కర్లు, 42 అంగన్‌వాడీ ఆయాలు, రెండు మినీ అంగన్వాడీ వర్కర్లు నియా మకానికి సంబంధించి నోటిఫికేషన్ను వాయిదా వేస్తున్నాం అన్నారు. లబ్ధిదారులు వెబ్ సైట్ ద్వారా దరఖాస్తును పంపించేందుకు పడుతున్న పాట్లు దృష్ట్యా, వారి ఫిర్యాదు మేరకు, ప్రజాప్రతినిధుల ఫిర్యాదుల మేరకు నోటిఫికేషన్ ను వాయిదా వేస్తున్నామన్నారు.



సిడిపివో జి.వి.రమణి



సిడిపివో శాంతిప్రియ

## సుగర్స్ కార్మికుల దీర్ఘకాలిక సమస్యలు పరిష్కరించాలని
## ఇండస్ట్రీస్ మినిష్టర్ మేకపాటి గైతమ్‌ల వినతి



ఇండస్ట్రీస్ మినిష్టర్ మేకపాటి గైతమ్‌ల వినతిపత్రం అందిస్తున్న యూనియన్ నాయకులు

చోడవరం: రాష్ట్రంలోని సుగర్స్ కార్మికుల దీర్ఘకాలిక సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ఇండస్ట్రీయల్ మినిష్టర్ మేకపాటి గౌతమ్‌కు ఆంధ్రప్రదేశ్ ఆల్-కోపరేటివ్ షుగర్ ఫ్యాక్టరీస్ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ అధ్యక్ష, కార్యదర్శులు పి.శ్రీనివాసరావు, శరగడం రామునాయుడు కలిసి వినతిపత్రం అందజేశారు. సెక్రటరియట్‌లో మంగళవారం మంత్రిని కలిసి షుగర్స్ కార్మికుల సమస్యలు వివరించగా

మంత్రి సానుకూలంగా స్పందించినట్లు...

గోవాడ షుగర్ ఫ్యాక్టరీ వర్కర్స్ గుర్తింపు యూనియన్ నాయకులు శరగడం రామునాయడు తెలిపారు.

## జాతీయస్థాయి పోటీలకు ఎంపికైన 'భాష్యం' విద్యార్థిని



విశాఖపట్నం : భాష్యం విద్యార్థులు విద్యలోనే కాకుండా క్రీడారంగంలో కూడా రాణిస్తూ జాతీయ స్థాయి పోటీలకు ఎంపిక కావడం ఆనందంగా ఉందని భాష్యం విద్యాసంస్థల ఛైర్మన్ భాష్యం రామకృష్ణ అన్నారు. ఈస్ట్ గోదావరి జిల్లా దానవాయిపేట భాష్యంలో 8వ తరగతి చదువుతున్న యండమూరి వైష్ణవి సూర్య టేబుల్ టెన్నిస్ రాష్ట్రస్థాయి పోటీల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచి జాతీయ స్థాయి పోటీలకు ఎంపికైన నేపధ్యంలో సోమవారం మెయిన్ క్యాంపస్‌లో శ్రీ భాష్యం రామకృష్ణ ఆమెను ప్రత్యేకంగా అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైష్ణవి సూర్య ఈస్ట్ గోదావరి టేబుల్ టెన్నిస్ (అండర్ 14) జట్టు కెప్టెన్‌గా వ్యవహరించి గుంటూరులో నిర్వహించిన రాష్ట్రస్థాయి టేబుల్ టెన్నిస్ పోటీల్లో టీమ్ ఈవెంట్‌లో విజయం సాధించడంతో పాటు బంగారు పతకాన్ని సాధించిందన్నారు. వ్యక్తిగత విభాగంలో జరిగిన పోటీల్లో తృతీయ స్థానంలో నిలిచి 2020 జనవరి 5వ తేదీన గుజరాత్ రాష్ట్రంలోని వడోదరలో ఎస్.జి.ఎఫ్.ఐ. ఆధ్వర్యంలో జరిగే జాతీయ స్థాయి టేబుల్ టెన్నిస్ పోటీలకు ఎంపికైందని రామకృష్ణ తెలిపారు.

ఈ సందర్భంగా వైష్ణవి సూర్యను అభినందిస్తూ భవిష్యత్‌లో మరిన్ని ఉన్నత విజయాలు అందుకోవాలని భాష్యం విద్యాసంస్థల జోనల్ అధికారి శ్రీ జి.యన్.సత్యనారాయణగారు, ప్రిన్సిపాల్ శ్రీ పి.హరిబాబు గారు, టేబుల్ టెన్నిస్ కోచ్ వేణుగోపాలరావు గారు, ఉపాధ్యాయులు మరియు ఉపాధ్యాయేతర బృందం ఆకాంక్షించారు.

## నాటుసారా అమ్ముతున్న మహిళను అదుపులోకి తీసుకున్న ఎస్ఐ

కొయ్యూరు : మండలంలో రత్నంపేట గ్రామంలో నాటుసారా అమ్ముతున్న మహిళను అదుపులోకి తీసుకున్నట్లు కొయ్యూరు ఎస్ఐ రెడ్డి ఆసిరి తాత తెలిపారు. గ్రామంలో ఐదు లీటర్ల నాటుసారాతో పట్టు పడిందని, కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు.

## అనంతగిరిలో ఆటో బోల్తా - పాసింజర్లకు తీవ్ర గాయాలు





అనంతగిరి : మండలంలోని, చిలకలగెడ్డ పంచాయతీలో, ఆటో బోల్తా, ఆటో లో ఉన్న భీమ పోలు పంచాయతీ రామచంద్ర పురం గ్రామం, శెట్టి దేవుడమ్మ,40,భర్త, కన్నయ్యకు కుడి చేయి విరిగిపోగా, అరకులోయ మండలం బస్కీ దేవరాపల్లి, గ్రామం నకు చెందిన పట్టంగి రామన్న, 58, పట్టంగి సీతమ్మ,50, కిల్లో మరియాకు, పాలకొండకు చెందిన లోకనాధ చౌదరి, యస్.వి.చౌదరి తీవ్రంగా గాయపడ్డారు. క్షతగాత్రులను యస్,కోట ప్రభుత్వాసపత్రికి తరలించగా లోకనాదచౌదరని, శెట్టి దేవడమ్మను, విశాఖపట్నం కేజీహెచ్ హాస్పిటల్ కు తరలించారు. దీనిపై కేసునమోదు చేయవలసి ఉంది.

## బాలోత్సవంలో నర్సాపురం కెజిబివి విద్యార్థినీలకు బహుమతులు



బహుమతులు సాధించిన విద్యార్థినీలతో ఎస్‌వో ఎస్.పద్మావతి

చోడవరం: పెందుర్తి మండలం శ్రీరాంపురంలో ఈనెల 12 నుంచి 14 వరకు మూడురోజులు జరిగిన బాలోత్సవంలో నర్సాపురం (చోడవరం మండలం) కస్తూర్బా గాంధీ విద్యానిలయం విద్యార్థినీలు పాల్గొని బహుమతులు గెలుచుకున్నట్లు పాఠశాల ఎస్ఓ ఎస్.పద్మావతి తెలిపారు. 17 విభాగాలలో విద్యార్థినీలు పాల్గొని రెండవ ఛాంపియన్ షిప్, 2 వేలు నగదు బహుమతి సాధించినట్లు ఆమె తెలిపారు.

విజేతలకు ధృవీకరణ పత్రాలు అందించి, విద్యార్థినీలకు తర్ఫీదునిచ్చిన సిఆర్‌టి పి.కన్యాకుమారి, పి.జానకీలను అభినందించారు.

## నవరత్నాల్లో భాగంగా ప్రతీ పేదవాడికి ఇళ్ల స్థలం
## తహశీల్దార్ శ్రీనివాసరావు



నాతవరం : నవరత్నాల్లో భాగంగా ప్రతీ పేదవాడికి ఇళ్ల స్థలాలు ఇచ్చేందుకు సిద్దంగా ఉన్నామని నాతవరం తహశీల్దార్ జి.శ్రీనివాసరావు అన్నారు. నాతవరం మండలంలోని అన్ని గ్రామ పంచాయతీలలో ప్రభుత్వ భూమిని ఎక్కడ ఉన్నా గుర్తించాలని, అర్హులైన ప్రతీ ఒక్కరికి ఇళ్ల స్థలాలు వచ్చేలా చూడాలని, విలేజ్ రెవెన్యూ సెక్రెటరీలకు, మడల సర్వేయర్లకు, వాలంటీర్ల సహా యంతో ప్రతీ ఊరులో ఎంత ప్రభుత్వ భూమి ఉందో తెలుసు కోవాలని, అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో డిప్యూటి నారాయణరావు పాల్గొన్నారు.

# కాణిపాకంలో వరసిద్ధి వినాయకుడి ఆలయాన్ని సందర్శించిన విశాఖ శారదా పీఠం ఉత్తరాధికారి స్వామి స్వాత్మానందేంద్ర

# సకల మానవాళికి ఆచరణీయం హిందూ ధర్మం

- స్వామి స్వాత్మానందేంద్ర సరస్వతి
- చిత్తూరు జిల్లాలో ప్రారంభమైన ధర్మ ప్రచార యాత్ర
- స్వామిజీ ఆశీస్సులు అందుకున్న ఎంపీ మిథున్ రెడ్డి







విశాఖపట్నం: హిందూ ధర్మం సకల మానవాళికి ఆచరణీయమన్నారు విశాఖ శారదా పీఠం ఉత్తరాధికారి స్వామి స్వాత్మానందేంద్ర సరస్వతి. ఈ విశ్వం సృష్టించినప్పుడే హిందూ ధర్మం ప్రారంభమైందన్నారు. హిందూ ధర్మంలో ఉండే ఆధ్యాత్మిక దృష్టి సకల ప్రాణికోటికి సంబంధించిందని, ఆ కారణంగానే చాలామంది విదేశీయులు సైతం హిందూ ధర్మాన్ని గౌరవిస్తున్నారని వివరించారు. విశాఖ శారదా పీఠం ఉత్తరాధికారి స్వాత్మానందేంద్ర చేపట్టిన హిందూ ధర్మ ప్రచార యాత్ర సోమవారం రాత్రి సదుం మండల కేంద్రానికి చేరుకుంది. అక్కడి అయ్యప్ప ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం చిత్తూరు జిల్లాలో యాత్రకు శ్రీకారం చుట్టారు. రాజంపేట ఎంపీ మిథున్ రెడ్డి తన తల్లి స్వర్ణలతమ్మతో కలిసి వచ్చి స్వామీజీని ఆశీస్సులు అందుకున్నారు. హిందూ ధర్మ ప్రచార యాత్ర సాగుతున్న తీరును ఎంపీ మిథున్ రెడ్డి స్వామిజీని అడిగి తెలుసుకున్నారు. తొలిరోజు ఈ యాత్ర పుంగనూరు, మదనపల్లి, పీలేరు, పూతలపట్టు నియోజకవర్గాల మీదుగా సాగింది. ఉదయం మదనపల్లి పట్టణంలోని యోగభోగేశ్వరస్వామి ఆలయాన్ని స్వామిజీ సందర్శించారు. వాల్మీకిపురంలోని పట్టాభిరాముని ఆలయానికి వెళ్ళారు. సాయంత్రం కాణిపాకం వరసిద్ధి వినాయకుని దర్శించుకున్నారు. స్వామిజీకి అధికారులు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. అంతకుముందు పీలేరు ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి కోరిక మేరకు వాయల్పాడులోని ఆయన నివాసానికి వెళ్ళి కుటుంబ సభ్యులకు ఆశీస్సులు అందించారు. యాత్రకు విశాఖ శారదాపీఠం భక్తులు ఎక్కడికక్కడ బ్రహ్మరథం పట్టారు. హిందూ ధర్మాన్ని ప్రబోధిస్తున్న స్వామి స్వాత్మానందేంద్రపై పూల వర్షం కురిపించారు. సదుంలో ఉదయం శారదా స్వరూప రాజశ్యామల అమ్మవారికి పీఠార్చన నిర్వహించారు. హిందూ ధర్మ ప్రచార యాత్ర ఆంధ్రప్రదేశ్ సమన్యకర్త గోసుల శివభారత్ రెడ్డి ఈ యాత్రలో స్వామిజీ వెంట వున్నారు. చిత్తూరు జిల్లాలో ఈ యాత్ర డిసెంబరు 21వ తేదీ వరకు కొనసాగుతుంది.

## సీఎం మంచి నిర్ణయం తీసుకున్నారు : మంత్రి ధర్మాన



అమరావతి : ఒక ప్రాంతం కాకుండా అన్ని ప్రాంతాలు సమానంగా అభివృద్ధి చెందేలా రాజధాని విషయంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మంచి నిర్ణయం తీసుకున్నారని మంత్రి కృష్ణదాస్ వ్యాఖ్యానించారు. మంగళవారం అసెంబ్లీ మీడియా పాయింట్ వద్ద విలేకరులతో ఆయన మాట్లాడుతూ.. ఈ సారి సభలో మొత్తం 19 బిల్లులు ప్రవేశపెట్టగా, 16 బిల్లులు ఆమోదం పొందాయని తెలిపారు. కీలకమైన దిశా బిల్లు ఆమోదం వల్ల మహిళల భద్రతకు సీఎం అత్యంత ప్రాధాన్యతనిచ్చారని పేర్కొన్నారు. సాక్షాత్తు ప్రధాని నరేంద్ర మోదీ దిశా బిల్లును ప్రశంసించారని వెల్లడించారు. కేరళ, పశ్చిమ బెంగాల్, ఢిల్లీ, ఒడిశా వంటి రాష్ట్రాలు దిశా చట్ట అమలుకు ముందుకు వచ్చాయని వివరించారు.

## సాధ్యం కాదన్న ప్రతిపక్ష పార్టీకి చేసి చూపించారు



విజయవాడ : ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేసే బిల్లుకు అసెంబ్లీ ఆమోదం తెలపడంతో కార్మికుల్లో ఆనందం వెల్లివిరిసింది. వైఎస్సార్‌సీపీ ట్రేడ్ యూనియన్ ఆధ్వర్యంలో నగరంలోని వైఎస్సార్ పార్కులో టపాసులు కాల్చి, స్వీట్లు పంచుకొని కార్మికులు సంబరాలు చేసుకున్నారు. తమ కల సాకారం చేసిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేసి, ఆయనకు అజన్మాంతం రుణపడి ఉంటామని నినాదాలు చేశారు. ఈ సందర్భంగా ట్రేడ్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు పూనూరు గౌతం రెడ్డి మాట్లాడుతూ.. ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేస్తూ ముఖ్యమంత్రి సాహసోపేతమైన నిర్ణయాన్ని తీసుకున్నారని కొనియాడారు. సీఎం నిర్ణయంతో ఆర్టీసీలో 53 వేల మంది కార్మికులు ప్రభుత్వ ఉద్యోగులు కాబోతున్నారని హర్షం వ్యక్తం చేశారు. విలీనం సాధ్యం కాదన్న ప్రతిపక్ష పార్టీ నోటికి కళ్లెం వేసారని అభినందించారు. ప్రజల సంక్షేమం కోసం సీఎం జగన్ తీసుకుంటున్న నిర్ణయాలు యావద్దేశాన్ని ఏపీ వైపు చూసేలా చేస్తున్నాయని తెలిపారు.

## ఎన్టీఆర్‌లా ట్రై చేసిన మహేశ్..

టాలీవుడ్‌లో ప్రస్తుతం ఉన్న బడా హీరోల్లో సూపర్ స్టార్ మహేశ్ బాబు ఒకరు. బాల నటుడిగానే సినీ రంగ ప్రవేశం చేసిన ఈయన.. ఎన్నో విజయవంతమైన చిత్రాల్లో నటించాడు. ఇక, 'రాజకుమారుడు' సినిమాతో హీరోగా పరిచయం అయినప్పటి నుంచే తన అందం, నటనతో ప్రత్యేక గుర్తింపును సంపాదించుకున్నాడు. ఈ క్రమంలోనే భారీ విజయాలను తన ఖాతాలో వేసుకున్నాడు. మధ్య మధ్యలో కొన్ని సినిమాలు నిరాశను మిగిల్చినప్పటికీ వెనకడుగు వేయకుండా దూసుకుపోతున్నాడు. వరుసగా సినిమాలు చేయడమే కాదు.. తన ఫ్యాన్స్‌ను కాలర్ పైకెత్తుకుని తిరిగేలా చేయడానికి ఆయన ఎంతగానో శ్రమిస్తుంటాడు. ఈ క్రమంలోనే మహేశ్ సరికొత్త ప్రయోగం చేయబోతున్నాడు. ఇంతకీ ఏంటా ప్రయోగం..? పూర్తి వివరాల్లోకి వెళితే.. సూపర్ స్టార్ మహేశ్ బాబు.. అనిల్ రావిపూడి కాంబినేషన్‌లో చేస్తున్న చిత్రమే 'సరిలేరు నీకెవ్వరు'. అనిల్ సుంకర, దిల్ రాజులతో కలిసి మహేశ్ స్వయంగా నిర్మిస్తున్న ఈ మూవీలో రష్మిక మందన్నా హీరోయిన్‌గా నటిస్తుండగా.. విజయశాంతి, బండ్ల గణేష్, సంగీత తదితరులు కీలక పాత్రలు చేస్తున్నారు. దేవీ శ్రీ ప్రసాద్ సంగీతం అందిస్తున్నాడు.

# చిత్రభాను

## సెంటిమెంట్‌ను ఫాలో అవుతున్న బోయపాటి..





బోయపాటి శ్రీను-నందమూరి బాలక ృష్ణ అంటే ఆ కాంబినేషన్ ఎలా ఉంటుందో అందరికీ తెలిసిందే. సింహా, లెజెండ్ చిత్రాలతో బాక్సాఫీస్‌ను కొల్లగొట్టిన ఈ ద్వయంపై.. నందమూరి అభిమానుల్లో అంచనాలు ఎప్పటికీ అలాగే ఉంటాయి. హ్యాట్రిక్ కొట్టేందుకు మరోసారి జట్టు కట్టగా చిత్ర ప్రారంభోత్సవం రోజునే.. ఓ పవర్‌ఫుల్ డైలాగ్ చెప్పి అందరిలో జోష్ నింపాడు. తాజాగా ఈ మూవీ గురించి ఓ ఆసక్తికరమైన వార్తలు హల్ చల్ చేస్తున్నాయి. మొన్నటి రూలర్ ఆడియో ఫంక్షన్లో బోయపాటి మాట్లాడుతూ.. హీరోయిన్ అంశం గురించి చెప్పుకొచ్చాడు. మా చిత్రానికి ఆ హీరోయిన్ ఫిక్స్ అయిందని, ఈ హీరోయిన్ ఫిక్సయిందని వినిపిస్తోందని, వాటిన నమ్మొద్దని తెలిపాడు. హీరోయిన్లను కన్ఫామ్ చేశాక తానే స్వయంగా ప్రకటిస్తానని చెప్పిన సంగతి తెలిసిందే. సెంటిమెంట్లకు ప్రాధాన్యతినిచ్చే బోయపాటి శ్రీను ప్రతీ సినిమాకీ ముందు తాను కనిపించి %--%యాక్షన్%--% చెబుతాడు. అదో ట్రేడ్ మార్క్‌గా మారింది. ఇప్పుడు ఓ కథానాయిక కూడా ఆ సెంటిమెంట్‌లో చేరింది. 'సరైనోడు'లో కథానాయికగా నటించిన క్యాథరిన్.. 'జయ జానకీ నాయిక'లో ప్రత్యేక పాటకు చిందులేసింది. అవి రెండూ హిట్ అవడంతో మరోసారి ఆమెను ఎంచుకున్నాడనటి టాక్. అయితే మొదటి హీరోయిన్ కోసం నయన్ నుంచి బాలీవుడ్ స్టార్ హీరోయిన్ల వరకు ట్రై చేస్తున్నాడని టాక్. స్టైల్ మార్చమని బాలయ్య సలహా.. కథానాయకుడు, మహా నాయకుడు లాంటి చిత్రాలు దారుణంగా బెడిసి కొట్టడంతో.. తాను చేయబోయే తదుపరి చిత్రాల్లో వైవిధ్యం ఉండాలని బాలయ్య కండీషన్ పెట్టినట్టు టాక్. అందుకే వివి వినాయక్ ఎన్ని కథలు చెప్పినా ఓకే చేయలేదని సమాచారం. ఈ క్రమంలో బోయపాటికి కూడా రొటీన్, ఊక దంపుడు కథలను కాకుండా కాస్త వైవిధ్యంగా ఉండేలా చూడమని సలహా ఇచ్చినట్లు వార్తలు వచ్చిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో కొత్త దనం కోసం.. డివోషనల్ టచ్ ఇవ్వనున్నాడనేది తాజా సమాచారం. ఇంతవరకూ యాక్షన్ .. ఎమోషన్ కి ప్రాధాన్యతనిస్తూ వచ్చిన బోయపాటి, ఈ సారి గ్రామీణ నేపథ్యంలో కథ అల్లుకుని, ఆ కథలో డివోషనల్ టచ్ ఉండేలా చూసుకున్నాడని అంటున్నారు. దాదాపు 70 కోట్ల బడ్జెట్‌తో మిరియాల రవీందర్ రెడ్డి ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నాడు.

## అదే నా డ్రీమ్ రోల్..



సూపర్ స్టార్ రజినీకాంత్ దర్బార్ అంటూ గ్యాంగ్‌స్టర్‌లను మట్టు బెట్టేందుకు వస్తున్నాడు. ముంబై నేపథ్యంలో సాగే ఈ కాప్ డ్రామాలో అదిత్యా అరుణాచలం పాత్రలో రజినీ రెచ్చిపోయినట్లు ట్రైలర్ చూస్తేనే తెలుస్తోంది. ఈ క్రమంలో మూవీ ప్రమోషన్స్ పెంచేందుకు చిత్ర యూనిట్ సిద్ధమైంది. ఈ నేపథ్యంలోనే ముంబైలో ఓ ఈవెంట్‌ను ఏర్పాటు చేశారు. ఆ సమావేశంలో రజినీ మాట్లాడుతూ అనేక విషయాలను వెల్లడించాడు. ఆ కోరిక అలానే ఉండిపోయింది.. తాను మహారాష్ట్రకు చెందిన వ్యక్తిని కాబట్టి అక్కడా ఓ సినిమా చేయాలనుకుంటున్నాను. మరాఠా సినిమాలో నటిస్తానని అన్నారు. ఇంతకుముందు ఓసారి మరాఠాలో ఆఫర్ వచ్చినా అది వర్కవుట్ కాలేదని, కానీ మరాఠా చిత్రం చేయాలన్న కోరిక మాత్రం అలానే ఉండిపోయిందని చెప్పుకొచ్చాడు. రజనీ ఇంత సాధించినా ఏ కారణం వల్ల ఇంకా సినిమాలు చేస్తున్నారు.. విశ్రాంతి తీసుకోవచ్చు కదా అని అడిగితే.. ఫ్రాంక్ గా చెప్పాలంటే డబ్బు కోసమే చేస్తున్నాను అంటూ నవ్వేసిన రజనీ.. నటన అనేది తనకు ఫ్యాషన్ అని అసలు సంగతి చెప్పాడు. ఏ పని చేసినా అది మనసు పెట్టి ప్రేమగా చేయాలని, ఫలితం అదే వస్తుందని రజనీ తెలిపాడు. పోలీస్ పాత్రలంటే నచ్చదు.. తనకు పోలీస్ పాత్రలు చేయడం నచ్చదని పేర్కొన్నాడు. అలాంటి పాత్ర చేయాలంటే చాలా బాధ్యతాయుతంగా ఉండాలని, తనకు సులభంగా చేసే పాత్రలంటే ఇష్టం కానీ మురుగదాస్ వైవిధ్యమైన కథతో తన దగ్గరకి వచ్చాడు కాబట్టి ఒప్పుకున్నానని తెలిపాడు. ఇప్పటివరకు చాలా జోనర్స్ లో సినిమాలు చేశాను కానీ నా డ్రీమ్ రోల్ మాత్రం చేయలేకపోయానని తన మనసులోని కోరికను చెప్పుకొచ్చాడు. ఇప్పటివరకూ దాదాపు 160 సినిమాలు చేశాను, 45 ఏళ్ళుగా ఇండస్ట్రీలో ఉన్నాను కానీ డ్రీమ్ రోల్ మాత్రం చేయలేకపోయానని ఆవేదన చెందాడు. ఇంతకీ రజినీ డ్రీం రోల్ ఏంటంటే.. 'ట్రాన్స్‌జెండర్' క్యారెక్టర్. వెండితెరపై ట్రాన్స్‌జెండర్ గా కనిపించాలనేది తన కోరిక అని చెప్పుకొచ్చాడు.

# అత్యధికంగా బ్యాక్ లాగ్, కారుణ్య, విభిన్న ప్రతిభా వంతుల నియామకాలు

## జిల్లా కలెక్టర్ వినయ్ చంద్



విశాఖపట్నం: జిల్లాలో అత్యధికంగా బ్యాక్ లాగ్, కారుణ్య, విభిన్న ప్రతిభావంతుల నియామకాలను జిల్లా కలెక్టర్ వి. వినయ్ చంద్ చేపట్టారు. 2016 మరియు 2017 సంవత్సరాలకు భర్తీ చేయకుండా ఖాళీగా ఉన్న బ్యాక్ లాగ్, కారుణ్య, విభిన్న ప్రతిభా వంతుల నియామకాలు కలిపి మొత్తం 86 పోస్టులను ఈ యేడాది నవంబరు, డిశంబరు నెలలో అత్యధికంగా భర్తీ చేశారు. జిల్లా లోని వివిధ కారణాల వలన మరణించిన ప్రభుత్వ ఉద్యోగుల కుటుంబాల సభ్యులలో ఒకరికి వివిధ శాఖలలో కారుణ్య నియామకాలు చేపట్టారు. 9 మంది వి.ఆర్.ఓ.లు మరణించిన సందర్భంగా వారి కుటుంబ సభ్యులకు ఈ యేడాది నవంబరు నెలలో 9 మంది వి.ఆర్.ఓ. పోస్టులకు నియామక పత్రాలు జారీ చేశారు. మరో 9 పోస్టులను నవంబరు 16వ తేదీన నియామక పత్రాలు జారీ చేశారు. ఇందులో వైద్య ఆరోగ్య శాఖకు ఒక ఆఫీసు సబార్డినేట్ పోస్టు, రెవెన్యూ శాఖకు 8 ఆఫీసు సబార్డినేట్ పోస్టులు కేటాయించడమైనది. నవంబరు 11వ తేదీన జూనియర్ అసిస్టెంట్ల పోస్టులకు నియామక పత్రాలు జారీ చేయగా ఇందులో విద్యా శాఖకు 3, హోం-2, రిజిస్ట్రేషన్-4, రెవెన్యూ -11, రహదారులు మరియు భవనాలు-2, ఖజానా శాఖకు-5, ఉపాధికల్పన, దేవాదాయ, కార్మిక, వైద్య, ఆరోగ్య, పబ్లిక్ హెల్త్, స్త్రీ, శిశు సంక్షేమం, తదితర శాఖలకు ఒక్కొక్క పోస్టు కేటాయించారు. 2016 సంవత్సరానికి సంబంధించి ఎస్.సి., ఎస్.టి. బ్యాక్ లాగ్ పోస్టులు టైపిస్టు ఒకటి, ఆఫీసు సబార్డినేట్ మూడు పోస్టులకు (డిశంబరు నెల 2019లో) నియామక పత్రాలు జారీ చేసియున్నారు. 2017 సంవత్సరానికి సంబంధించిన బ్యాక్ లాగ్ పోస్టులకు 1 జూనియర్ అసిస్టెంట్ పోస్టుకు నియామక పత్రాలు జారీ చేసియున్నారు.

2016 మరియు 2017 సంవత్సరానికి సంబంధించి మరో 5 గురు సర్టిఫికేట్లు పరిశీలనకు జిల్లా విద్యా శాఖకు పంపడమైనది అవి వచ్చిన వెంటనే మరో 5మందికి ఉద్యోగ నియామక పత్రాలు జారీ చేయనున్నారు. విభిన్న ప్రతిభావంతుల బ్యాక్ లాగ్ పోస్టులు ఈ యేడాది నవంబరు ఆఫీసు సబార్డినేట్, స్వీపర్, వాచ్ మన్, ల్యాబ్ టెక్నీషియన్, తదితర 27 పోస్టులను భర్తీ చేశారు.

ఈ పోస్టుల భర్తీ వలన నిరుద్యోగ యువత జీవితాల్లో వెలుగు నింపారు.

# ఆత్మస్థైర్యంతో అడుగేస్తే విజయం మీ సొంతమవుతుంది

## ఉన్నత లక్ష్యాను ఏర్పరచుకోవాలి .. వర్సిటీ వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి




ఆంధ్ర విశ్వకళాపరిషత్: పాఠశాల స్థాయినుంచి ఆత్మస్థైర్యంతో అడుగేస్తే విజయం మీ సొంతమవుతుందని ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి అన్నారు. మంగళవారం ఉదయం ఏయూ స్నాతకోత్సవ మందిరంలో విశాఖ ప్రైవేట్ అన్ ఎయిడెడ్ స్కూల్స్ మేనేజ్‌మెంట్స్ అసోసియేషన్ (విపుస్మ) నిర్వహించిన విద్యార్థుల అవగాహన సదస్సును ఆయన ప్రారంభించారు. అనంతరం విద్యార్థులనుద్దేశించి మాట్లాడుతూ చిన్నతనం నుంచి ఉన్నత లక్ష్యాలను స్థిరపరచుకుని వాటిని సాధించే దిశగా పనిచేయాలన్నారు. బిల్‌గేట్స్, సచిన్ టెండూల్కర్ వంటి వారి జీవితాలను ఉదహరిస్తూ వారు లక్ష్యాలను చేరుకోవడానికి చిన్నతనం నుంచి చేసిన కృషిని వివరించారు. విజయం సాధించడానికి ఆత్మవిశ్వాసం ఎంతో ప్రధానమన్నారు. సరైన మార్గదర్శకంతో పనిచేస్తే విజయం సాకారం అవుతుందన్నారు.

నిరంతరం జ్ఞానాన్ని వృద్ధి చేసుకోవాలనే తపనతో ముందుకు సాగాలన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి వై.ఎస్ జగన్ మోహన రెడ్డి రాష్ట్రంలో విద్య రంగానికి అధిక ప్రాధాన్యతను అందిస్తున్నారన్నారు.

మహాత్మాగాంధీ 150 జయంతి సంవత్సరాన్ని పురస్కరించుకుని విశాఖలోని మధురవాడ నుంచి కూర్మన్నపాలెం వరకు ఉన్న జాతీయ రహదారికి మహాత్మగాంధీ రహదారిగా నామకరణం చేయాలని విపుస్మ సభ్యులు చేసిన ప్రతిపాదను ఎంపీ వి.విజయసాయి రెడ్డి దృష్టికి తీసుకువెళతానన్నారు.

విపుస్మ చీఫ్ మెంటార్ ఏ.క్రిష్ణా రెడ్డి మాట్లాడుతూ అసోసియేషన్ సహకారంతో విద్యారంగానికి అవసరమైన విభిన్న కార్యక్రమాలను చేపట్టడం జరుగుతోందన్నారు. తమ అసోసియేషన్ నుంచి ప్రతీ సంవత్సరం ఉపాధ్యాయుల, విద్యార్థుల, మేనేజ్‌మెంట్‌కు ఉపయుక్తంగా సామర్థ్యాల పెంపునకు అవసరమైన విభిన్న కార్యక్రమాలను నిర్వహించడం జరుగుతోందన్నారు. సంస్థ అధ్యక్షులు ఎం.వెంకట రావు మాట్లాడుతూ విద్యార్థులు తొలిసారిగా పాఠశాల విద్యను పూర్తిచేసే స్థాయికి చేరుకున్నారన్నారు.

అనంతరం వివిధ పాఠశాలల యాజమాన్యాలకు వీసీ ప్రసాద రెడ్డి జ్ఞాపికలు, ప్రశంసా పత్రాలను ప్రదానంచేశారు. కార్యక్రమంలో సంస్థ కార్యదర్శి ఎస్.శ్రీనివాస రావు, కోశాధికారి ఎం.వి.వి సత్యనారాయణ, వి.శివ రామ్ ప్రసాద్ మెనన్, సి.హెచ్ సూరిబాబు, పి.నూకరాజు, వివిధ పాఠశాలల నిర్వాహకులు, కరస్పాండెంట్‌లు పాల్గొన్నారు.

అనంతరం విద్యార్థులకు వ్యక్తిత్వ వికాసంపై సతీష్, భౌతికశాస్త్రంపై రాజ్ కుమార్, సోషల్‌లో మహేశ్వర రావు, ఇంగ్లీషులో సోమయాజులు, తెలుగులో చిన సూర్య నారాయణ, బయాలజీలో అల్లా ఉద్దీన్, హిందిపై మధుమతిలు విద్యార్థులకు అవగాహన కల్పించి వారి సందేహాలను నివృత్తి చేశారు.

# 19, 20 తేదీలలో గీతం " గుసాక్ కార్నివాల్"




సాగర్‌నగర్: గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయంలో విద్యార్థులను నూతన ఆలోచనల వైపు నడిపించ డానికి ఏర్పాటైన గీతం యూనివర్సిటీ సైన్సు ఎక్టవిటి సెంటర్ (గుసాక్) ఆధ్వర్యంలో ఈ నెల 19, 20 తేదీలలో సాంకేతిక సాంస్కృతిక యువ జనోత్సవం గుసాక్ కార్నివాల్‌ను నిర్వహిస్తున్నట్లు విద్యార్థి వ్యవహారాల విభాగం డైరక్టర్ ప్రొఫెసర్ కె.వీరభద్రం తెలిపారు. గీతం డీమ్డ్ విశ్వవిద్యా లయంలో మంగళవారం ఆయన గుసాక్ కార్ని వాల్‌లో భాగంగా నిర్వహించిన కార్నివాల్ వాక్‌లో ఆయన పాల్గొన్నారు. ఈ ఏడాది గుసాక్ కార్నివాల్‌ను జల సంరక్షణ-మన సంరక్షణ అనే నినాధంతో నిర్వహిస్తున్నామని న్నారు. ఆంధ్ర ప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల నుంచి దాదాపు 10 వేల మంది విద్యార్థులు ఈ కార్నివాల్‌కు హజరయ్యే అవకాశం ఉందన్నారు. విద్యార్థులకు జల రక్షణపై సాంకేతిక పోటీలతో పాటు సైబర్ సెక్యూరిటీ, ఎథికల్ హ్యాకింగ్, స్టార్టప్ లపై వర్క్ షాప్‌లను నిర్వహిస్తామన్నారు. విద్యార్థులకు సినిమా నిర్మాణంపై ఆసక్తిని గమనించి ఈ ఏడాది ప్రముఖ దర్శికలతో వర్క్‌షాప్‌ను ఏర్పాటు చేస్తున్నామన్నారు. వీటితో పాటు క్రికెట్, టెన్నిస్ పోటీలు, సాంస్కృతిక ప్రదర్శనలు ఉంటాయని తెలిపారు. కార్నివాల్ నడకలో భాగంగా విద్యా ర్థులు వివిధ వేషాలను ధరించి ఫ్లాష్ మాబ్‌తో అలరించారు. గుసాక్ కార్నివాల్‌లో భాగంగా క్రికెట్ పోటీలను నిర్వహించారు. గుసాక్ నిర్వహణ కమిటి సభ్యులు డి.శ్రీనిస్, సూర్య కిరణ్, సాయి మోహన్, పి.సందీప్ పాల్గొన్నారు.

# అన్ని రాష్ట్రాల్లో దిశ చట్టం అమల్లోకి రావాలి'

## ఏపీ మహిళా కమిషన్ చైర్‌పర్సన్ వాసిరెడ్డి పద్మ



ఢిల్లీ : మహిళలపై జరుగుతున్న ఆక ృత్యాలను నివారించడానికి దేశవ్యాప్తంగా అన్ని రాష్ట్రాల్లో ఏపీ ప్రభుత్వం ఇటీవల తీసుకొచ్చిన దిశ చట్టం అమల్లోకి రావాల్సిన అవసరం ఉందని ఏపీ మహిళా కమిషన్ చైర్‌పర్సన్ వాసిరెడ్డి పద్మ వ్యాఖ్యానించారు. మంగళవారం ఢిల్లీలో జరిగిన జాతీయ మహిళ కమిషన్ సమావేశంలో ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా దిశ ఘటనలో తెలంగాణ పోలీసుల చర్యను అభినందించారు. సమావేశంలో ఆమె మాట్లాడుతూ.. మహిళల విషయంలో దేశంలో చట్టాలను కఠినంగా రూపొందించాలని కోరారు. రాజకీయ నేతలు, పార్టీల కోసం అర్ధరాత్రి కూడా తెరుచుకునే సుప్రీంకోర్టు తలుపులు, మహిళలపై జరిగిన దారుణాలపై ఎందుకు తెరుచుకోవడం లేదని అందరూ ప్రశ్నిస్తున్నారన్నారు.

దేశవ్యాప్తంగా హోం మంత్రులు, డీజీపీల సమావేశాలు ఏర్పాటు చేస్తున్నప్పుడు మహిళల భద్రతపై ఎందుకు సమావేశాలు పెట్టరని ప్రశ్నించారు. సోషల్ మీడియాలో ఇష్టానుసారంగా పోస్టులు పెడుతున్నారని, వారిపై చర్యలు తీసుకోవాలని కోరారు. అత్యాచారాలు, హత్యలపై దేశవ్యాప్తంగా ప్రత్యేక కోర్టులు ఏర్పాటు చేయాలని సూచించారు. ఏపీలోని ప్రతీ జిల్లాలో ప్రత్యేక కోర్టులు ఏర్పాటు చేసేందుకు అసెంబ్లీలో బిల్లు పెట్టిన విషయాన్ని సమావేశంలో ప్రస్తావించారు. మరోవైపు మహిళలపై జరుగుతున్న నేరాలపై ప్రస్తుతం ఉన్న చట్టాల అమలుపై జనవరిలో విజయవాడలో సమావేశం ఏర్పాటు చేస్తున్నట్టు వెల్లడించారు. ఈ సమావేశంలో పాల్గొనేందుకు జాతీయ మహిళా కమిషన్ చైర్‌పర్సన్‌ను, అన్ని రాష్ట్రాల మహిళా చైర్‌పర్సన్‌లను ఆహ్వానించామని తెలిపారు.

# రక్షణ కల్పించటమే 'దిశ' చట్టం ముఖ్యోద్దేశం

## ఏపీ డీజీపీ గౌతమ్ సవాంగ్

అమరావతి: మహిళలకు పూర్తి స్థాయిలో రక్షణ కల్పించడమే 'దిశ' చట్టం ముఖ్య ఉద్దేశమని ఏపీ డీజీపీ గౌతమ్ సవాంగ్ అన్నారు. ప్రభుత్వం నూతనంగా ప్రకటించిన 'దిశ' చట్టంపై డీజీపీ గౌతమ్ సవాంగ్ మంగళవారం సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. 'దిశ' చట్టంపై జిల్లా ఎస్పీ, ఉన్నతాధికారులతో 'వర్క్ షాప్' ఏర్పాటు చేశామని ఆయన తెలిపారు. మహిళలకు పూర్తి స్థాయిలో రక్షణ కల్పించడమే 'దిశ 'చట్టం ఉద్దేశమని.. వేగంగా కేసు దర్యాప్తు జరపడంతో పాటు నిందితులను తక్షణమే అరెస్ట్ చేస్తామని డీజీపీ గౌతమ్ సవాంగ్ అన్నారు.

సాధ్యమైనంత తొందరగా ఫోరెన్సిక్ నివేదికలు, డీఎన్ఏ రిపోర్ట్ వచ్చే విధంగా అన్ని రకాల చర్యలు తీసుకుంటామని ఆయన వివరించారు. నిర్ణీత సమయంలో వయస్సు నిర్ధారణ, పోస్ట్ మార్టం, అన్ని రకాల మెడికల్ రిపోర్ట్స్‌ను పూర్తి చేసేందుకు సిద్ధంగా ఉంటామని ఆయన చెప్పారు. విజయవాడతో పాటు విశాఖపట్నం, తిరుపతి నగరాల్లో ఫోరెన్సిక్ ల్యాబ్స్ సదుపాయం ఏర్పాటు చేయబోతున్నామని డీజీపీ వెల్లడించారు. విజయవాడ ఫోరెన్సిక్ ల్యాబ్‌ను మరింతగా పటిష్టపరచనున్నామని ఆయన తెలిపారు.



అత్యాచారాలు ఎక్కువగా జరుగుతున్న జిల్లాలలో స్పెషల్ కోర్టులు ఏర్పాటు చేయబోతున్నామని డీజీపీ గౌతమ్ సవాంగ్ పేర్కొన్నారు. ఈ వర్క్‌షాప్‌లో అన్ని జిల్లాల ఎస్పీలు, డీఐజీలు, ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# ఘనంగా మార్గశిర మాసోత్సవాలు



బురుజుపేట: ఉత్తరాంధ్ర కల్పవల్లి శ్రీ కనకమహాలక్ష్మీ అమ్మవారి దేవస్థానంలో మార్గశిరమాసోత్సవములు సందర్భంగా మంగళవారం శ్రీ చక్రనవవర్నార్చన, లక్ష్మీ హోమం, వేదపారాయణ, సప్తశతీ పారాయణ, మహావిద్యాపారాయణ నిర్వహించుట జరిగినది. అధిక సంఖ్యలో భక్తులు శ్రీ అమ్మవార్ని దర్శించుకున్నారు.

**శ్రీ కనకమహాలక్ష్మీ అమ్మవారికి సువర్ణ పుష్పములతో**

**అష్టదళ పద్మారాధన ప్రత్యేక పూజ**

శ్రీ కనకమహాలక్ష్మీ అమ్మవారి దేవస్థానంలోనేడు స్వర్ణ పుష్పార్చన (అష్టదళ పద్మారాధన) 108 స్వర్ణపుష్పాలతో ప్రత్యేక పూజ మంగళవారం ఉదయం నిర్వహించుట జరిగినది. ఈ పూజలో 38 మంది ఉభయదాతలు పాల్గొన్నారు.

**అన్నదానం:**

ప్రతి రోజు నిర్వహించు అన్నప్రసాద వితరణ మంగళవారం 3,000 మంది భక్తులకు నిర్వహించుట జరిగినది.

**సాంస్కృతిక కార్యక్రమం:**

సాంస్కృతిక కార్యక్రమములలో భాగంగా మంగళవారం జి.కె.వి. కాంక్షిత వారిచే క్లాసికల్ మ్యూజిక్ భక్తులను ఏంతగానో అలరించినది. సాంస్కృతిక కార్యక్రమములో భాగంగా నేడు కాళ్ళ అప్పారావుచే బుర్రకథ ఏర్పాటు చేయడమైనది.

**శ్రీ అమ్మవారి అష్టలక్ష్మీ అలంకారము**

శ్రీ కనక మహాలక్ష్మీ అమ్మవారి దేవస్థానంలో అదిలక్ష్మీ అలంకారంతో శ్రీ అమ్మవారు దర్శనమిచ్చేదరు.

# స్వచ్ఛ సర్వేక్షణ్‌లో గ్రేటర్‌కు ఉత్తమ ర్యాంకు సాధనే లక్ష్యం

- స్వచ్ఛసర్వేక్షణ్ అజెండాగా అధికారులు పనిచేయాలి
- వార్డు సెక్రటరీల ద్వారా ప్రజలకు అవగాహన కల్పించండి
- సింగిల్ డిజిట్ ర్యాంకు సాధనకు కృషి
- జివిఎంసి కమిషనర్ డా.జి.సృజన




విశాఖపట్నం: జనవరిలో జరుగబోయే స్వచ్ఛసర్వేక్షణ్ కు అధికారులు, సిబ్బంది ప్రజల భాగస్వామ్యంతో పూర్తి స్థాయిలో పనిచేస్తేనే విశాఖ నగరానికి ఉత్తమ ర్యాంకు సాధించగలమని జివియంసి కమిషనర్ డా.జి.సృజన అన్నారు. మంగళవారం స్వచ్ఛ సర్వేక్షణ్‌కు సంబంధించిన పనులు వేగవంతం, పూర్తి చేయాల్సిన పనులుపై జివియంసి సమావేశ మందిరంలో అధికారులతో కమిషనర్ సమీక్ష నిర్వహించారు.

ఈ సమీక్షా సమావేశంలో కమిషనర్ మాట్లాడుతూ, ముందుగా స్వచ్ఛ సర్వేక్షణ్‌కు సంబంధించిన పనులు, అవగాహన కార్యక్రమాలు వాటిపై జోనల్ అధికారులును జోన్ వారీగా పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరాలను అడిగి తెలుసుకున్నారు. ప్రజలకు మౌళికసదుపాయాలు అందించటంలో అధికారులు పూర్తి స్థాయి బాధ్యతలు చేపట్టాలన్నారు. ప్రతి ఇంటిలో తడి, పొడి చెత్తను వేరుచేసి రోజు జివియంసికి అందించటం, ఇంటి వద్ద తడి చెత్త నుండి సేంద్రీయ ఎరువు తయారు చేసి ఇంటిలో మొక్కలకు ఉపయోగించటం, సింగిల్ యూజ్ ప్లాస్టిక్‌నకు స్వస్తి పలికి ప్రత్యామ్నాయ వస్తువులు వినియోగించటం, రోడ్లపై, వీధులలో చెత్తను పారవేయకుండా చెత్త బుట్టలను ఉపయోగించడం, నీటిని ఆదా చేయుటకు ఇంకుడు గుంటలు నిర్మించుకోవటం, దోమల వృద్ధి చెందకుండా పరిసరాల పరిశుభ్రత పాటించటం, స్వచ్ఛ సర్వేక్షణ్ -2020 సర్వే బృందం ప్రజలు అడిగే అంశాలపై వివరాలు తెలియపరచటం తదితర వాటిపై ప్రజలలో అవగాహన కల్పించి చైతన్యపరచుటకు వార్డు సెక్రటరీలకు శిక్షణను ఇవ్వాలని జోనల్ కమిషనర్లను ఆదేశించారు. ప్రతి వార్డులో రోజు ఉదయం నుంచి జరిగిన పారిశుధ్య పనులను డంపర్‌బిన్, కాంపేక్టర్ బిన్‌లలో రోజు చెత్తను శుభ్రం చేసింది, లేనిది స్వయంగా తనిఖీ చేసి ఫోటో తీసి శానిటరీ ఇన్‌స్పెక్టర్లు కమిషనర్‌కు తెలియపరచాలన్నారు.

నగరంలోనున్న హోటల్స్, స్కూల్సు, కాలేజిలు, ఆసుపత్రులు, రెస్టారెంట్స్ వద్ద వారు ట్విన్ బిన్స్ ఏర్పాటు చేసుకునేటట్లు, అచ్చట ఉత్పత్తి అయిన తడిచెత్త నుండి అక్కడే సేంద్రీయ ఎరువు తయారు చేసేటట్లు, సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వినియోగించకుండా ఉండేటట్లు నిత్యం పర్యవేక్షణ చేస్తు వారికి అవగాహన కల్పించాలని జోనల్ కమిషనర్లను ఆదేశించారు. స్వచ్ఛ సర్వేక్షణ్ ప్రదాన అజెండాగా పనిచేసి అధికారులు, సిబ్బంది విశాఖనగరాన్ని పరిశుభ్ర నగరాల జాబితాలో ప్రథమ స్థానంలో నిలపాలన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కమిషనర్లు ఎ.వి.రమణి, వి.సన్యాసిరావు, జె.డి అమృత్ జి.సత్యనారాయణ, ఎగ్జామినర్ ఆఫ్ అకౌంట్స్ వై.మంగపతిరావు, సిఎంఓహెచ్ డా.కె.ఎస్.ఎల్.జి శాస్త్రి , అందరు జోనల్ కమిషనర్లు, ఎస్.ఇలు, ఇఇలు, ఎడిహెచ్ ఎమ్.దామోదర్, ఎఎంఓహెచ్‌లు, డిప్యూటి ఎడ్యూకేషనల్ ఆఫీసర్ అప్పలనరస, ఎసిపి రాజేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

VIJAYABHANU - Visakhapatnam
Editor : B. Chandra Sekhar, Printed and Published by him on behalf of VIJAYABHANU PUBLICATIONS PVT. LTD., Published and Printed at VIJAYABHANU PRESS, D.No. 9-3-17, Pithapuram Colony, Visakhapatnam - 530 003.
R.N.I. No. 32157/77. Postal Regd. No. J/VM-RNP/32 K Phone : 2564353, Fax : 0891-2569004 K e-mail: vijayabhanudaily@gmail.com